సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

శుక్రవారం • 9 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 193 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/



కేంద్రంపై ఆంధ్ర జనం

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాలు గురువారం రాష్ట్రబంద్ చేపట్టాయి. వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొన్నాయి. బస్ డిపోల వద్ద టీడీపీ కార్యకర్తలు, వైసీపీ, వామపక్ష నేతలు నిరసనకు దిగారు. దీంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బంద్ నేపథ్యంలో ఏపీలో స్కూళ్లు మూతపడ్డాయి. బంద్ కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఆందోళనకారులు బంద్ నిర్వహించారు.

- కదలని బస్సులు, కిటకిటలాడిన రైళ్లు
- మూతపడ్డ విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు
- పలుచోట్ల ఆందోళనకారుల అరెస్టులు

ఏపీలో బంద్ ప్రశాంతం..
ఉత్తరాంధ్రలో విజయవంతం

కన్నెర్ర


మద్దిలపాలెం వద్ద జనసేన, వైకాపా రాస్తారోకో


వైకాపా నేత తైనాల అరెస్టు

న్యూస్‌లీడర్ @ నెట్‌వర్క్

విశాఖలోని మద్దెలపాలెం బస్ డిపో వద్ద వామపక్షాలు బైఠాయించాయి. బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ విశాఖ నగరంలో ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం నుంచి వివిధ రైళ్ళలో విశాఖ చేరుకున్న ప్రయాణికులు బస్సులు లేక తమ ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. ఆందోళనకారులు రైల్వేస్టేషన్‌కు వస్తారన్న సమాచారంతో జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది భారీగా మోహరించారు. విశాఖ మన్యం పాడేరులోనూ బంద్ జరుగుతోంది. వేకువజాము నుంచే రద్దీగా ఉండే రహదారులు మిగతా 2లో ▶


డిపోలకే పరిమితమైన బస్సులు

కార్మికుల గోడు పట్టని జాయింట్ కలెక్టర్

ప్రయివేటు కార్యక్రమం కోసం కోర్టుకు డుమ్మా

జేసీ సృజన గైర్హాజర్‌కు హైకోర్టు జరిమానా, కార్మికుల అసహనం

ముఖ్యమంత్రి ప్రాపకం కోసమేనని సర్వత్రా విమర్శలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల గోడు పట్టని జాయింట్ కలెక్టర్ తీరుపట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి ప్రాపకం కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సృజన కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించారని ఆరోపిస్తున్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలో 2010జూన్ నాటికి 184 మంది కార్మికులు పదవీ విరమణ పొందారు. వీరికి మొత్తం మూడు కోట్ల రూపాయలు ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించవలసి ఉంది. బకాయిలు చెల్లించకపోవడంతో దాడి సూర్య ప్రకాశరావు సారధ్యంలో 64 మంది రిటైర్డు ఉద్యోగులు హైకోర్టుకు వెళ్ళారు. వీరికి


ఈ నెల 2న ఏయూలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నారా బ్రాహ్మణి, జేసీ సృజన

మొత్తం రూ. కోటి ఎనభై లక్షలు రావలసి ఉంది. అయితే వీరిలో 30 మంది మరణించారు. రిటైర్డ్ కార్మికుల వాదనలు విన్న హైకోర్టు వీరికి అనుకూలంగా బకాయిలను మిగతా 2లో ▶

హక్కుతోనే ప్రశ్నిస్తున్నారు

ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించాల్సిందే..!


అణిచివేయొద్దు.. ప్రశాంతతకు సహకరించండి

ఏపీకి జరిగిన అన్యాయం దేశమంతా చర్చించాలి

రాష్ట్రవ్యాప్త బంద్‌పై సీఎం చంద్రబాబు ఆదేశాలు

దుబాయ్ నుంచి ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్

ప్రత్యేక ప్రతినిధి



"ప్రజల సెంటిమెంట్ ను గౌరవించండి. బంద్ ప్రశాంతంగా జరిగేలా సహకరించండి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న బంద్‌పై దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షించారు. అరబ్ ఎమిరేట్స్‌తో ఎంవోయూ చేసుకునేందుకు, విశాఖ సమ్మిట్‌కు విదేశీ సంస్థలను ఆహ్వానించేందుకు దుబాయ్ వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని పరిస్థితులను అక్కడనుంచే ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. జిల్లాల కలెక్టర్లు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోన్న మిగతా 2లో ▶

గందరగోళం

లోక్‌సభ, రాజ్యసభలోనూ రగడ

తెదేపా ఎంపీలపై స్పీకర్ ఆగ్రహం

దిల్లీ: విభజన హామీల అమలుపై ఏపీ ఎంపీల నిరసనలతో గురువారం రెండు సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ లోక్‌సభలో ఆందోళన చేస్తున్న తెలుగుదేశం ఎంపీలపై స్పీకర్ సుమిత్రా మహాజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీల అమలు అంశంపై రాజ్యసభలోనూ ఆందోళన కొనసాగింది. ఏపీకి చెందిన ఎంపీలు తమ నిరసన గళాన్ని సభకు తెలియజేశారు. 'మీరు చేసే నినాదాలు ఇతర సభ్యులకు ఇబ్బందిగా ఉంది. నిరసన తెలపండి కానీ.. గట్టిగా నినాదాలు మాత్రం చేయొద్దు. దయచేసి మీరు మీ స్థానంలో కూర్చోండి. క్రమశిక్షణ తప్పితే చర్యలు తీసుకోవడానికి వెనుకాడను' అని స్పీకర్





ఎంపీలను గట్టిగానే హెచ్చరించారు. అయినప్పటికీ ఎంపీలు తగ్గకపోవడంతో సభను 11.34 నిమిషాల వరకు వాయిదా వేశారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ తప్పెటగూళ్ల వేషధారణలో కంజరతో సభలోని వచ్చి దాన్ని వాయించేందుకు ప్రయత్నించడం గందరగోళానికి దారితీసింది. పార్లమెంటు సిబ్బంది ఆయన్ని వారించి బయటకు పంపేశారు. ఆంధ్రప్రదేశ్‌కు దక్కాల్సిన ప్రయోజనాల విషయంలో తెలుగుదేశం ఎంపీలు పోరు మరింత ఉద్ధృతం చేశారు. వరుసగా నాలుగోరోజు లోక్‌సభలో ఆందోళన చేపట్టారు. వెల్‌లోకి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని, పార్లమెంటు సాక్షిగా మిగతా 2లో ▶

జగమేమాయ!



చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అంటే ఇదే సార్.. మట్టి చెంబుతో నీళ్లు ఇచ్చినప్పుడే తప్పు సరిదిద్దుకోమంటే సరిపోయేది..!

ఒకే దేశం, ఒకే గుర్తింపులో తప్పేముంది?

సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : ఒకే దేశం, ఒకే గుర్తింపు ఉండాలన్న నినాదంలో తప్పేముందని పశ్చిమ్ బంగా ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'ఆధార్' అమలు పథకాన్ని తప్పు పడుతూ తృణమూల్ కాంగ్రెస్ సుప్రీంకోర్టులో చేసిన సవాల్‌పై విచారణ జరిగింది. ఆధార్ పథకంలో ప్రజా ప్రయోజనం కంటే రాజకీయ లబ్ధే ఎక్కువగా కన్పిస్తోందని కపిల్ సిబాల్ తన మిగతా 2లో ▶





సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

2

విశాఖపట్నం | శుక్రవారం 9-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300


GENERAL

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/Business/Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇప్పబడును
SVL HOME LOANS
8886155155

కావలెను
I.T.I చదివిన ఎలక్ట్రీషియన్స్ కావలెను సిటీ లిమిట్స్ వారు మాత్రమే సంప్రదించగలరు
0891 2711900
94947 81212


WANTED

కావలెను
INSTANT SAMBAR POWDER డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. వయస్సు : 18 సం॥ - 40సం॥ జీతం : 7000/- to 10,000/-
70361 92719


EDUCATION


WET CLOTHES **HANGER**
Ph:9849400823

PLOT FOR SALE
షీలా భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999

బిజినెస్ ఆఫర్
మేము ముడుకుల నొప్పులకు, ప్రత్యేకంగా తయారు చేసిన POWER STRONG OIL & JEL ... కావలెను.
70954 26820

ఫ్లాష్..ఫ్లాష్..ఫ్లాష్..
మధురవాడ, పరదేశిపాలెంలో వుడా అప్రూవ్ PLOTS & FLATS గ్రేటర్ కమ్యూనిటీ 2&3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్స్ కలవు. 80% లోన్ సౌకర్యం కలదు.
కార్తికేయ దత్త శర్మ
75699 99446
85220 60006

కావలెను
మెడికల్ షాపులో పనిచేయుటకు సేల్స్ బోయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత.
94419 92345

కావలెను
ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ ఏజెంట్స్ డోర్ టు డోర్ సేల్స్ స్త్రీలు, గృహిణులు, డ్వాక్రా మహిళలు, బ్యూటిషియన్స్ కావలెను. జీతం + అలవెన్స్
91773 88289

WANTED
CAR DRIVER above 35 years, COLLECTION ASST Office Asst with basic Computer Knowledge
Mr.V.N.MURTHY
43-16-12, Uma Nilayam, TSN Colony, VSP
9246621652/42

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి. AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118

ఎన్నార్జీ సమస్యలు
ఎన్నార్జీ సమస్యలు డబ్బు, మనశ్శాంతి, సౌఖ్యం, ఆరోగ్యం అన్నీ చిక్కులే.. అని విసుగుపోయారా! సత్వర పరిష్కారం కోసం సంప్రదించండి..
శ్రీ రుద్రా జ్యోతిష్యాలయం అక్కయ్యపాలెం, విశాఖ-16
98481 84660

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

FOR SALE
మారుతి ఆల్టో 2007 మోడల్ 70,000 కిమీ సింగిల్ హ్యాండ్ పై నడిచిన బ్లాక్ కలర్ కారు, మంచి రన్నింగ్ కండిషన్‌లో అమ్మకమునకు కలదు.
బ్రాండెడ్ సోఫాసెట్ (3 పీసెస్) అమ్మకమునకు కలదు.
98484 56997

PLOTS FOR SALE
4999/- లకే వుడా అప్రూవ్డ్ ప్లాట్స్
రామనారాయణం ఆనుకొని కొత్తగా నిర్మించిన రింగ్ రోడ్డు దగ్గరలో,విజయనగరం.
93131 88888
92666 88888

బిజినెస్ ఆఫర్
నిత్యజీవితంలో మనం వాడే నిత్యావసర వస్తువులు బ్రాండెడ్ ఉదా. టాటాసాల్ట్, కోల్గేట్ పేస్ట్, సంతూర్, రిన్‌సోప్స్ 5 to 30% డిస్కౌంట్ పొందుటకు ప్రతినెలా అధిక ఆదాయాన్ని సంపాదించే అద్భుత బిజినెస్ ప్లాన్. ఆసక్తి గల మిత్రులకు, మహిళలకు మా ఆహ్వానం.
వివరాలకు సంప్రదించండి
95819 87456

కావలెను
ఎమ్.వి.పి కోలనీ లో గల ప్రముఖ లేడీస్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు లేడీ వంట మాస్టర్ కావలెను.
ఉచిత వసతి+భోజనం +జీతం
96526 28160
95731 00288

కావలెను
పరవాడలో ప్రముఖ ఫార్మా కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ (M) వయస్సు : 35 సం॥లోపు వారు కావలెను.
జీతం : 9000/-
PF+ESI+WEEKLY OFF
80966 50333
94941 35502

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

లెక్చరర్స్ -శిక్షణా సంస్థ
... స్పోకెన్ ఇంగ్లీష్ ... 75 రోజులు, 700 గంటల ... బాలాజీ
94402 79283
98855 26890

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, ...
• విశాఖపట్నం : ... ప్రతినెల 5,19 తేదీల్లో
• రాజమండ్రి : ... ప్రతినెల 3,17 తేదీల్లో
• కాకినాడ : ... ప్రతినెల 4,18 తేదీల్లో
ఆదివారం / పండగ సెలవుల్లో కూడా మందులు అమ్మబడును

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స
కొరకై సంప్రదించండి.
హోమియో క్లినిక్
డా. మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజెస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, ... విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

BUILDING FOR SALE
250 Sq.Yds. 4 Portions
BUILDING FOR SALE
at D.No. 57-7-16/2 Gokul Nagar, Opp. Parameswari Theatre, Kancharapalem, Visakhapatnam-08.
Cont : G. Srinivasarao House Owner
98482 12904

హక్కుతోనే ప్రశ్నిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

బంద్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్షించారు. బంద్ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, జనజీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాగునీరు, భోజన వసతి కల్పించాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సకాలంలో సక్రమంగా స్పందించాలన్నారు. శాంతియుతంగా బంద్ పాటిం చేవారికి పోలీసులు సహకరించాలని, అతిచివేత చర్యలకు పాల్పడొద్దని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల్లో ఉన్నా సెంటిమెంట్‌ను గౌరవించాలన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడడం మనందరి బాధ్యత అన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. ఎందుకు న్యాయం జరగలేదని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందన్నారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేయవద్దన్నారు. బంద్ నేపథ్యంలో ఎక్కడా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పార్లమెంట్‌లో పోరాటం చేస్తోన్న ఎంపీలకు సంఘీభావంగా ప్రజలు బంద్ పాటిస్తున్నారని తెలిపారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, హింసాత్మక శక్తులు బంద్‌లో ప్రవేశించకుండా చూడాలన్నారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా అన్ని ప్రాంతాలపై నిఘా ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డీజీపీ మాలకొండయ్య, ఇంటలిజెన్స్ ఎ.బి.వెంకటేశ్వరరావు ,సీఎంవో కార్యదర్శి రాజమౌళి, రియల్ టైం గవర్నెన్స్ సీఈవో అహ్మద్ బాబు, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.

కావలెను
విశాఖపట్నం రైల్వే న్యూ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న మల్టీ క్యుజిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం గల ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్లు కావలెను
92466 69992

K. MANI KIRAN
MS-OFFICE+DTP RS.1500/-
MS-OFFICE RS. 750/-
C LANGUAGE RS.1250/-
CORE JAVA RS. 999/-
J2EE+CORE RS. 2500/-
WEB DESIGNING RS. 1200/-
WEB DEV+ DESIGN RS. 2000/-
HARDWARE RS. 999/-
IEEE PROJECTS STARTS FROM RS. 1500/-
90000 66689
94919 83555

లీడర్
చదవండి !
చదివించండి!!

కేంద్రంపై ఆంధ్రా జనం కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారే బోసిబోయాయి. పాడేరులో ఉదయానే తెరిచే కాకా హోటళ్లు మూతబడ్డాయి. తెల్లవారి నుంచి పాడేరులో సీఐ, ఎస్సైలు సీఆర్‌పీఎఫ్, స్థానిక పోలీసులు భారీగా మోహరించారు. ఎటువంటి ఆందోళనలు జరగకుండా పాడేరు కాంప్లెక్స్ వద్ద సీపీఎం కార్యకర్తలను పోలీసులు జీపులో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆర్టీసీ బస్‌లు డిపోకే పరిమితం కావడంతో కాంప్లెక్స్ పరిసరాలు బోసిబోయాయి. పాడేరు మండలం గుత్తులపుట్టు, జి.మాడుగుల మండలం మద్దిగరువు సంత వ్యాపారస్తులు, రైతులు వాహనాలు లేక ఇబ్బందులు పడ్డారు.

విజయనగరంలో.. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా గురువారం చేపట్టిన రాష్ట్రబంద్‌లో భాగంగా విజయనగరం జిల్లాలో విపక్షాలు చేపట్టిన బంద్ విజయవంతమైంది. గురువారం వేకువ జామునుంచే వామపక్షాలు, వైసీపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డెక్కి ఎక్కడికక్కడ వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఆర్టీసీ స్వచ్ఛందంగా బస్సులను నిలిపివేసింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా తమ పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేశారు. సినిమాహాళ్లు కూడా స్వచ్ఛందంగా మూసివేయడంతో బంద్ ప్రభావం జిల్లా వ్యాప్తంగా కనిపించింది. రైళ్ల రాకపోకలు యథావిధిగా సాగడం, ఆటోలు, మ్యాక్సీలు తిరగడం వల్ల ప్రయాణికుల అవస్థలు తప్పాయి. జిల్లా కేంద్రమైన విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ వద్ద వామపక్షాల నేతృత్వంలో విపక్షాలన్నీ కలిసి ధర్నా నిర్వహించాయి. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలను మూసివేయించారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, వైసీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీరికి ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకత్వం మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఎంపీలకు సంఘీభావం ప్రకటించింది. ఆ పార్టీ ప్రధానకార్యదర్శి ఐవిపి రాజు, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తదితరుల నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌బంగ్లా నుంచి మయూరి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మయూరి కూడలిలో మానవహారం నిర్వహించి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శోభ స్వాతిరాణి మాట్లాడుతూ రాష్ట్రవిభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నింటినీ కేంద్రప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ తక్షణమే విడుదల చేయాలని, ఆర్థికసంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని, బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిధులు విడుదల చేయాలని ఆమె కోరారు.

శ్రీకాకుళంలో.. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయానికి నిరసనగా శ్రీకాకుళంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలో తెల్లవారుజాము నుంచే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఆర్టీసీ డిపోలతో పాటు ప్రధాన కూడళ్లలో మోహరించారు. శ్రీకాకుళం రెండు ఆర్టీసీ డిపోలతో పాటు పలాస, టెక్కలి, పాలకొండ డిపోల నుంచి దగ్గర ప్రాంతాలకు తప్ప దూరప్రాంతాలకు బస్సులు వెళ్ల లేదు. అలాగే సుదీర్ఘ ప్రాంతాల నుంచి రాత్రి బయలుదేరిన బస్సులు డిపోలకు చేరుకున్నాయి. వామపక్షాల నేతలతో పాటు మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో విశాఖపట్నం వెళ్లేందుకు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక బస్సు వేసి పంపించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగింది.. జిల్లాల్లోని బస్ డిపోల వద్ద టీడీపీ కార్యకర్తలు, వైసీపీ, వామపక్ష నేతలు నిరసన చేపట్టారు. బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రాజధాని జిల్లాలు గుంటూరు, కృష్ణాలో బంద్ ప్రభావం తీవ్రంగా కనిపించింది. కృష్ణా జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగింది. ఆర్టీసీ డిపోల ఎదుట విపక్షాల ఆందోళనకు దిగాయి. దీంతో పండిట్ నెహ్రూ బస్టాండ్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. బస్టాండ్ ఎదుట బస్సులను విపక్ష నేతలు అడ్డుకున్నారు. లారీ ఓనర్లు కూడా స్వచ్ఛంధంగా బంద్ పాటించారు. గుంటూరు జిల్లాలోని సచివాలయాని వెళ్లే మార్గం ఉండవల్లిలోనూ ఆందోళనకారులు ఫ్లకార్డులు, బ్యానర్లతో ధర్నా చేపట్టారు.పశ్చిమ గోదావరిజిల్లాలో బంద్ కొనసాగింది. ఏలూరు, తణుకులో బస్సులను విపక్షాలు అడ్డుకున్నారు. ఏలూరులో వామపక్ష నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బంద్ నేపథ్యంలో జూట్ మిల్లును మూసివేశారు. అటు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. అలాగే కొవ్వూరు ఆర్టీసీ డిపో ఎదుట వామపక్ష నాయకులు, కార్యకర్తల ధర్నాకు దిగాయి. జంగారెడ్డిలో వామపక్షాలు, వైసీపీ అధ్వర్యంలో బంద్ జరిగింది. విభజన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాకినాడ ఆర్టీసీ డిపో ఎదుట విపక్షాలు ఆందోళనకు దిగాయి. బంద్ సందర్భంగా ఆర్టీసీ స్వచ్ఛంధంగా బస్సులను నిలిపివేసింది. అలాగే ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగుతోంది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఆందోళనకారులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. పుట్టపర్తి ఆర్టీసీ డిపో ఎదుట సీపీఐ, సీపీఎం కార్యకర్తలు ఆందోళనకు దిగాయి. దీంతో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా డిపోలకే పరిమితమయ్యాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విభజన హామీలను అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. కర్నూలులో కొత్త బస్టాండ్ దగ్గర సీపీఐ నాయకులు ఆందోళన దిగాయి. సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆందోళనలో పాల్గొన్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. తిరుపతిలో బంద్ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర వామపక్ష కార్యకర్తలు ధర్నా చేశారు. వామపక్షాల రాష్ట్ర బంద్ ప్రభావం తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూల్, చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో స్పష్టంగా కనిపించింది. ప్రభుత్వం, ప్రైవేటు విద్యా సంస్థలు సెలవులు ప్రకటించాయి. బ్యాంకులు, వ్యాపార వాణిజ్య సంస్థలు తెరుచుకోలేదు. అన్ని రాజకీయ పక్షాలు బంద్‌కు మద్దతు తెలపడంతో అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో బంద్ ప్రభావం పడింది. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చడంతో పాటు బడ్జెట్లో ఏపీకి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. కేంద్రం వైఖరిని నిరసిస్తూ సీపీఐ, సీపీఎం నేతలు ఆందోళనకు పిలుపునివ్వగా... వైకాపా, కాంగ్రెస్ పార్టీ, జనసేన పార్టీ మద్దతు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద తెదేపా ఎంపీలు నిరసన ప్రదర్శన చేపట్టారు.

రాజ్యసభలో... విభజన హామీల అమలుపై 15 రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని కేంద్రమంత్రి సుజనాచౌదరి డిమాండ్ చేశారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం, అమరావతి నిధులపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ ప్రజల మనోభావాలను కేంద్రం అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు సూచించారు. ఈ సభ చేసిన హామీలను అమలు చేయట్లేదన్నారు. హామీలు అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సభకు ఉందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న సుజనాచౌదరి రాష్ట్రపతి ప్రసంగాన్ని ఎలా వ్యతిరేకిస్తారని వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. మంత్రివర్గంలో ఉండి ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మంత్రివర్గంలో ఉన్నవారు అడ్డుకోకుండా పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకురావాలన్నారు. సభ్యులు సభ సజావుగా సాగేలా సహకరించాలని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు కోరారు. ఆయా అంశాలపై సూచనలు స్వీకరించేందుకు సభ సిద్ధంగా ఉందన్నారు. మంత్రివర్గంలో ఉన్నా సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వొచ్చని సూచించారు.

ఛైర్మన్ తీరుపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం..

రాజ్యసభ సభ వాయిదా అనంతరం ఎంపీ విజయ సాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై ఛైర్మన్ తీరు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన ఛైర్మనే నిబంధనలు అమలు చేయకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఛైర్మన్ తీరుపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఒక మంత్రి మరొక మంత్రికి సలహా ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యను ఛైర్మన్ ఎలా సమర్థిస్తారని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు.

పార్లమెంట్ వద్ద వైఎస్ఆర్ సీపీ ఎంపీల ధర్నా..

రాష్ట్ర విభజన హామీల అమలుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తమ పోరాటాన్ని ఉధృతం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదాతో, రాష్ట్రానికి న్యాయం చేయలంటూ ఎంపీలు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాలో పార్టీ ఎంపీలు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, వరప్రసాద్, మిథున్ రెడ్డి, వైఎస్ అవినాష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలు మాట్లాడుతూ విభజన హామీల అమలుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఒకే దేశం, ఒకే గుర్తింపులో తప్పేముంది?

(మొదటి పేజీ తరువాయి)

వాదనలను వినిపించగా, భారతదేశమంతా ఒకే గుర్తింపు ఉండాలనుకోవడంలో ఎంతమాత్రం తప్పులేదని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాతోకూడిన ఐదురుగు సభ్యుల ధర్మాసనం తెలిపింది. 'మనమంతా భారతీయులం. నిజానికి భారతీయులమనేదే అతి పెద్ద గుర్తింపు. స్వాతంత్ర్య సమరయోధులు మనకందించిన వారసత్వం. ఇది మనతో అంతమయ్యేది కాదు. మన ముందు తరాలకు మనం అందించే గొప్ప బహుమతి ఇదే. దేశమంతా ఒకే గుర్తింపు ఉండాలనే లక్ష్యంతో పెట్టిన 'ఆధార్'పథకంలో ఎందుకు తప్పులు ఎంచుతున్నారని ధర్మాసనం ప్రశ్నించింది. దీనికి స్పందించిన కపిల్ సిబాల్'భారతీయులమైనందుకు మనం గర్వించాలి. మధ్యలో ఈ ఆధార్ ఎందుకు?. ఈ ఒక్క ఆధార్‌తోనే భారతీయులకు గుర్తింపు ఉంటుందనుకోవడం పొరపాటు. ఆధార్ రాకముందు వారందరూ భారతీయులు కారా? భారతీయుడికి ఉండాల్సిన హక్కుల్లో వ్యక్తిగత స్వేచ్ఛకూడా ఒకటి. ఆ హక్కును ఈ ఆధార్ హరిస్తుంది. దేశంలో పెద్ద పెద్ద సమాచారాలే హ్యాకింగ్‌కు గురవుతున్నాయి. డిజిటల్ యుగంలో వ్యక్తిగత సమాచారం ఎంతమేరకు సురక్షితంగా ఉంటుంది. ఒక భారతీయుడిగా నా వ్యక్తిగత సమాచారాన్ని భద్రంగా పెట్టుకోవడం నా హక్కు. అలాగని ప్రభుత్వం నా ఆధార్ సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని నేను అనడం లేదు. ఈ ఆధార్ మీద ఎంతవరకు విశ్వసనీయత ఉందనేదే నా ప్రశ్న.'అని అన్నారు. ఇది డిజిటల్ యుగం. ఎంతో సాంకేతిక అభివృద్ధి చెందింది. వ్యక్తిగత సమాచారం గోప్యతపై సందేహం అవసరం లేదని సుప్రీం బదులిచ్చింది. దీనిపై తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

కావలెను
... విజయనగరం, ... ప్రాంతాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ. మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9441283936,8522095122

కార్మికుల గోడు పట్టని జాయింట్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించాలని తీర్పు వెలువరించింది. తుమ్మపాల సుగర్స్ పర్సన్ ఇంఛార్జి గా కూడా బాధ్యతలు వహిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సృజన దీనిపై స్పందించలేదు. దీంతో బాధితులు జేసీపై కోర్టు ధిక్కారం కేసు వేశారు. ఈ కేసులో సృజన ఈ నెల 2వ తేదీన స్వయంగా హైకోర్టుకు హాజరు కావలసి ఉంది. కాని ఆమె వెళ్ళకుండా అదే రోజు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక ప్రయివేటు కార్యక్రమానికి హాజరయ్యారు. తుమ్మపాల విశ్రాంత కార్మికుల సమస్య జటిలమైనదని, సుగర్ ఫ్యాక్టరీ ప్రత్యేక అధికారిణిగా బాధ్యతలు వహిస్తున్న జేసీ, కోర్టుకు సైతం హాజరు కానంత ప్రాధన్యత ఓ ప్రయివేటు కార్యక్రమానికి ఎందుకు ఇవ్వవలసి వచ్చిందని నిలదీస్తున్నారు. ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కోడలు నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా హాజరు కావడంతో జేసీ తొలి ప్రాధన్యత ఇచ్చారని స్పష్టమవుతోం దంటున్నారు. కోర్టుకు హాజరు కావడం కంటే ఏదీ ముఖ్యం కాదనే విషయం జాయింట్ కలెక్టర్ విస్మరించడం దారుణమని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి ప్రోటోకాల్ వర్తించని ఓ ప్రయివేటు కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అంతటి ప్రాధన్యత ఇవ్వడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రజలు గ్రహించగలరని అంటున్నారు. ఆ కార్యక్రమానికి నారా బ్రాహ్మణి కాకుండా వేరే వ్యక్తి ఎవరైనా వచ్చి ఉంటే జేసీ వెళ్ళి ఉండేవారా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి కోడలు అయినంత మాత్రాన ముఖ్య విషయాలు విస్మరించి మరీ వెళ్ళిపోవడం ఎంతవరకు సబబని అడుగుతున్నారు. గైర్హాజరు కారణంగా హైకోర్టు ఆమెకు రూ. రెండు వేలు జరిమానా విధించిందని, ఆమె చేసింది నేరమని దీని ద్వారా రుజువైందని చెబుతున్నారు.

కాగా గురువారం ఈ కేసు హైకోర్టుకు విచారణకు వచ్చింది. సంబంధిత అధికారులతో చర్చించి, రిటైర్డ్ కార్మికుల బకాయిల చెల్లించే తేదీని చెప్పడానికి ఆరు వారాల సమయం కావాలని ఈ సందర్భంగా జేసీ కోర్టును అభ్యర్థించారు. అయితే ఆరు వారాల అనంతరం బకాయిలు చెల్లిస్తామంటేనే అంతవరకు గడువిస్తామని, లేదా వచ్చే సోమవారం లోపు బకాయిలు ఎప్పుడు చెల్లించేది స్పష్టం చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం ఈ కేసును వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. కోర్టుకు హాజరైన సృజన తనకు కోర్టు విధించిన రెండువేల రూపాయల జరిమానాను చెల్లించారు.

కోర్టుకు హాజరు కాకపోవడం నేరమని, అందుకు జరిమానా తప్పదనేది ఐఏఎస్ అధికారిణికి తెలియని విషయం కాదని, తెలిసి కూడా లైట్ తీసుకోవడం ఆమె స్థాయికి తగిన పనికాదని తుమ్మపాల సుగర్స్ రిటైర్డ్ కార్మికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వంటి అత్యున్నతమైన పదవిలో ఉన్న వ్యక్తి అందరికీ ఆదర్శ ప్రాయంగా ఉండాలని, చట్టాల పట్ల, విధానాల పట్ల అత్యంత గౌరవం ఉండాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఉన్నత స్థాయి అధికారుల చర్యలు వారి స్థాయిని తగ్గించేలా ఉండకూడదని స్పష్టంచేస్తున్నారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశం కలుగుతుందని చెబుతున్నారు.

కావలెను
ప్రముఖ ఎమ్.ఎస్.సి కంపెనీలో పార్ట్/ఫుల్ టైమ్ పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.
అర్హత : పదవ తరగతి ఆపైన
90522 40909
99595 86780

RAMANUJAN & RAMAN
Opp.R.T.C. Complex, Visakhapatnam
98850 80592
2018 IIT-NEET-BITSAT-EAMCET CRASH COURSE COACHING

PLOTS FOR SALE
స్మార్ట్ సిటీ విశాఖ నగరం సమీపంలో అతి తక్కువ ధరలకే ఇండ్ల స్థలాలు.
73867 09339

కావలెను
చికెన్ షాపులో పనిచేయుటకు అనుభవం గల చికెన్ కట్టర్స్ కావలెను.
98858 20860

A.B.C (G.Y.M)
BASHA BODY Care (A.C) Ladies & Gents
Body Building, Weight Lifting, Fat Loss, Yoga, Aerobics, Fitness Training,
Opening Timings : 5:00am to 9:00pm
RAILWAY NEW COLONY, URVASI
9666820768,7095381396

కావలెను
I.B.L బ్యాంక్‌లో పనిచేయుటకు 10th చదివినవారు ఆఫీస్ అసిస్టెంట్, టెలికాలర్, డ్రైవర్లు అర్జంటుగా కావలెను.
జీతం : 8000/- + T.A.
70750 64222

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శుక్రవారం 9-2-2018

26నుంచి టీసీసీ పరీక్షలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చేతి వృత్తుల్లో శిక్షణ(టీసీసీ పొందిన వారికి ఈ నెల 26నుంచి మార్చి 1వరకు పరీక్షలు జరుగనున్నాయని జిల్లా విద్యాశాఖ చేతి వృత్తుల విభాగం అధికారి కె.దానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ, హ్యాండ్‌లూమ్ వీవింగ్ తదితర వాటిలో శిక్షణ పొందిన వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు www.brea p.gov.in వెబ్‌సైట్‌లో 7రోజుల ముందుగా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.





బంద్ విజయవంతం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:
ప్రత్యేక హోదా, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాలు ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. నగరంలో ఎక్కడక్కడ దుకాణాలు స్వచ్ఛందంగా మూసివే శారు. అలాగే సినిమా హాల్‌లు, పాఠశాలలు, విద్యాసంస్థలు, కళాశాలలు బంద్ చేశారు. నగరంలో ప్రముఖ కూడలిలో వామపక్షాలు, వైసీపీ, కాంగ్రెస్, జనసేనా, ప్రజాసంఘాలు, ఉత్తరాంధ్ర చర్చావేదిక, తదితర సంఘాలు, రాజకీయపార్టీలు ఎక్కడక్కడ నిరసనలు, ర్యాలీలు నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై మండిపడ్డారు. జగదాంబ జంక్షన్, మద్దిలపాలెం, కంచరపాలెం, ఎన్ఏడీ, రామాటాకీస్, కాంప్లెక్స్ తదితర అన్ని ప్రదేశాల్లో బంద్ ప్రశాంతంగా జరిగాయి. పోలీసులు అన్ని చోట్ల ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోపక్క టీడీపీ నాయకులు కూడా బయటకు వచ్చి కేంద్రప్ర భుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసనలు తెలియజేశారు.



వైసీపీ ఆధ్వర్యంలో.....

వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో అన్ని కూడలిలలో నాయకులు నిరసనలు తెలియజేశారు. మద్దిలపాలెం జంక్షన్ దరి వామపక్షాలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ మేరకు తూర్పు నియోజక వర్గం ఇన్‌చార్జ్ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో మిత్ర పక్షంగా వున్న టీడీపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగేళ్ళుగా అన్యాయం చేస్తావున్న నోటుకు ఓటు కేసు భయంతో మోడీ అడగలేకపోతున్నారని, ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ వీరి నాటకం బయటపడ్డాకా పార్లమెంట్ దగ్గర ఎంపీలు, ఎమ్మెల్యేలతో నిరసనలతో నాటకాలాడిస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కేంద్రప్రభుత్వాన్ని నిలదీయాలనుకుంటే రాజీనామాలు చేయించి వస్తే కలిసి పోరాడి సాధించుకుందామని తెలియజేశారు. ఈ ఉద్యమం ఇంకా తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. జగదాంబ జంక్షన్ నుండి పూర్ణమార్కెట్ తదితరల పాంత్రాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మళ్ళ విజయప్రసాద్, తైనాల విజయకుమార్,కోలా గురువులు, జాన్‌వెస్లీ, గరికిన గౌరీ, పేర్ల విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ ఆధ్వర్యంలో......

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రరాష్ట్రానికి జరిగిన అన్యాయం పట్ల ఆంధ్రరాష్ట్రంలో అగ్నిజ్వాలలు రగులుతున్నాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎజే స్టాలిన్ అన్నారు. నేడు జరిగిన బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు, దుకాణాదారులు, అన్ని పార్టీలు రోడ్డు పైకి వచ్చి నిరసనలు తెలియజేశారన్నారు. వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే రాష్ట్రానికి రావాల్సిన పునర్విభజన చట్టంలో అంశాలు, రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్ట్ నిధులు,వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వకపోతే ఇకపై ఈ ఉద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. సీపీఐ నాయకులు స్టాలిన్, ఎ. విమల,జేడీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో.....

సర్వసతి పార్కు నుండి కాంపెక్స్ వరకు భారీ ర్యాలీ చేపట్టి నిరసనలు తెలియజేశారు. వామపక్షాలు కలిసి మద్దిలపాలెం, జగదాంబ జంక్షన్ దరి పాంత్రాల్లో రోడ్లపై బైఠాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు సిహెచ్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ ఆంధ్రా ప్రజలంటే అంతా చులకన పనికిరాదని, ఆగ్రహానికి గురిఅవుతే చాలా వరకు వెళుందని, దానికి జరిగే పరిణామాలకు పూర్తి భాద్యత ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదా 5 ఎళ్ళు కాదు 15 ఎళ్ళు కావాలని, ఇస్తామని ప్రగాల్భాలు పలికి రాష్ట్రానికి ఏ ఒక్కటి కూడా ఇవ్వకుండా అన్యాయం చేస్తే సహించబోమని అన్నారు. ఆంధ్ర ప్రజలను చేతకాని తనంగా చూస్తే ఖబ్డార్ అంటూ సవాలు విసిరారు. చివరి బడ్జెట్‌లో నైనా ఆంధ్రాకు న్యాయం చేస్తారిని చూసిన ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు.

పూర్తి భద్రత కల్పించాం..

నేడు జరుగుతున్న బంద్ ప్రశాం తంగా జరిగేలా భారీ బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం జరగ కుండా రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యం తో ఎక్కడక్కడ ప్రొటక్ట్ చేయడం జరిగింది. బంద్ నిర్వహణలో ఎటు వంటి అవాంచ నీయ సంఘటనలు జరి గకుండా పటిష్ట చర్యలు చేపట్టడం జరిగింది. ఎవరైనా ఆస్తి, ప్రాణ నష్టం కలిగించేలా చేస్తే అరెస్టులు చేస్తాం.



-ఏసీపీ నరసింహామూర్తి

ఇకపై ఉద్యమం తీవ్రతరం చేస్తాం..

సినిమాహాల్స్, దుకాణాలు, విద్యాసంస్థలు మూసివేత

ఆగిన ఆర్టీసీ చక్రాలు, ఇబ్బంది పడిన ప్రయాణికులు

స్వచ్ఛందంగా ముందుకొచ్చిన ప్రజలకు వామపక్షనేతలు కృతజ్ఞతలు





జనసేన అధ్వర్యంలో...

జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ర్యాలీ నిర్వహించారు. వామపక్షపార్టీలతో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. ఈ మేరకు పార్టీ కొ ఆర్డినేటర్ వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ పాలనకు చరమగీతంపాడాల్సి సమస రం ఏర్పడిందన్నారు. మనకొర దాతో మనమే కొటుకోకుండా కేంద్రం మెడలు వంచే విధంగా ఆంధ్రప్రజలు అగ్నిజ్వాలలు రగిలిస్తున్నారని అన్నారు. లక్ష కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని, ఇవ్వలేదని రాష్ట్రం దోబూచులాడుతున్నాయని అన్నారు. అసలు ఎంత విడుదల చేశారు.., ఎంత ఖర్చుపెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రా యువత ఆవేదనతో వున్నారని రాష్ట్రం మొత్తం రోడ్డున పడ్డారని అన్నారు. దక్షిణ భారతదేశానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. జనసేన కార్యకర్తలు శివప్రసాద్, రాహుల్, గోపి, నివాస్ వర్మ, రాజు, వీరేంద్ర, సుధా, దుర్గా, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో.....

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విశాఖ జలఉద్యానవనం నుండి జగదాంబ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ మేరకు పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనువాస్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా కల్పించకుండా నాలుగు సంవత్సరాలు వృదా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టంలో ఏ హామీ కూడా నేరవేర్చలేదని, దానిపై చంద్రబాబు మాట్లాడానికి కూడా భయంతోనే ఉన్నాడని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి ఓట్లు దండుకుని రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆంధ్రప్రజల ఆగ్రహానికి గురికాకముందే రాష్ట్రానికి రావాల్సిన వాటిని ప్రకటించకపోతే అందరూ కలిసి సమిష్టిగా నరేంద్రమోడీకి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పీఎస్ఎన్. రాజు, కె. సత్యన్నారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షింకా, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ గోపాలరెడ్డి, వాసుదేవారావు,కంటుముచ్చు తాతారావు, చోడదాశి సుధాకర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



కొంప ముంచిన కేంద్రం



టీడీపీ 27వ వార్డు అధ్వర్యంలో జగదాంబ జంక్షన్ దరి నిరసనలు తెలియజేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై రాష్ట్ర అధికార పార్టీ నాయకులు బయటకు వచ్చి నినాదాలు తెలిపారు. రాష్ట్రానికి న్యాయం చేయని పక్షంలో తిరుగుబాటు మొదలువుతుందని నాయకులు హెచ్చరించారు. టీడీపీతో కేంద్ర ప్రభుత్వం మిత్ర పక్షంగా వుండి కూడా కొంప ముంచిందని మండిపడ్డారు. ఇకపై భారీ ర్యాలీలు జరుగుతా యన్నారు. దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే టీడీపీ పార్టీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్ అధ్వర్యంలో ఇప్పటికే ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈకార్యక్రమంలో 27వార్డు అధ్యక్షుడు బాపు ఆనంద్, నాయకులు పరదేశి నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ అధ్వర్యంలో..

పూర్ణమార్కెట్ నుండి జగదాంబ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ముఠా కార్మిక సంఘం నాయకులు మన్మధరావు మాట్లా డుతూ కేంద్రం ఇప్పటికే పెంచిన ధరలుతో సామన్యప్రజలు సతమవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానంతో ప్రవేశపెట్టిన జీఎస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్ ధరలు చేర్చ కుండా రోజురోజుకు పెంచుకుంటూ పోతే పరోక్షంగా ఆ భారం నిత్యవసర వస్తువులపై కూడా పడుతుందని మండిపడ్డారు. మోడీ మాయాజాలంతం సామాన్యల నడ్డివిరగొట్టి, కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడమే ఆయన ముఖ్యఉద్దేశమని అన్నారు. చివరి బడ్జెట్‌లో కూడా రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని తేలిపోయిందన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, మేస్త్రీలు పైడిరాజు, అప్పలరెడ్డి పాల్గొన్నారు.



ఏయులో... తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యా ర్థులు రోడ్డెక్కి ఉద్యమ బాట పట్టారు. కేంద్రం విభజనహామిలో చెప్పిందేమిటి? బడ్జెట్‌లో ఇచ్చిందే మిటని? నవ్యాంధ్రకు న్యాయం జరగాలని నినాదా లతో వర్సిటీలో విద్యార్థి సంఘాలు హోరెత్తిం చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ వర్సిటీలో అన్ని కళాశాలకు వెళ్ళి నేడు వర్సిటీ లోబంద్ ప్రకటించి నట్లు విద్యా ర్థులకు సూచించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రియాంక మాట్లా డుతూ రాష్ట్ర బంద్ తో కేంద్రం తలవంచేలా చేయాల న్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం, ఎస్ఎఫ్ఐ, ఏఐ ఎస్ఎఫ్, పీడీఎస్ యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు సంయుక్తంగా బంద్‌లో పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్వర్యంలో

విశాఖ రైల్వేజోన్, ప్రత్యేక హోదా, విశాఖపట్నంకు హైకోర్టు బెంచ్, గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు, యీమ్స్, విభజన హామీలు నేరవేర్చాలని ఉత్తరాంధ్ర చర్చా వేదిక సభ్యులు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. జగదాంబ జంక్షన్ దరి వామపక్ష నేతలతో కలిసి నినాదాలు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు త్రినాథ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG
Tender Notice No.29/2017-18/EE(PL&C)/GVMC, Dt:06-02-2018

01. Number of Works	: 01 (One)
	: EE Level Rs.7.48 Lakhs
03. Down Loading Starting Date	: 06-02-2018 @ 09.00 PM
04. Down Loading End Date	: 14-02-2018 @ 02.00 PM
05. Last date of Submission of bid	: 14-02-2018 @ 02.30 PM
06. Date of opening Tenders	: 14-02-2018 @ 03.00 PM

Further details at http://www.apeprocurement.gov.in
O/o the Executive Engineer (PL&C), GVMC
For Commissioner GVMC
పరిశుభ్రతే మన ఆరోగ్యం

కేంద్రం పొత్తులపై పునః సమీక్షిస్తాం

మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంపై పొత్తులపై పునః సమీక్షించేందుకు వెనుకాడబోమని మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం గాజువాకలో హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సంచలన ప్రకటన చేసారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం మంజూరు చేయాల్సిన నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే కేంద్ర నిర్ణయాలను వ్యతిరేకిస్తామన్నారు. అవసరమైతే పొత్తుల విషయంలో కఠోర నిర్ణయాలు చేయడానికి కూడా ముఖ్య మంత్రి వెనుకాడబోరని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తెలుగు దేశం పార్టీ బంద్‌లో పాల్గొందని, జిల్లాలో బంద్ విజయవంతం అయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయ్‌లో ఉన్నప్పటికీ రాష్ట్రంలో జరుగుతున్న బంద్ విషయాలను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు న్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ అధ్వర్యంలో గోపాలపట్నం బంక్ జంక్షన్ దరి మానవహారం నిర్వహించి కేంద్ర బడ్జెట్‌తో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఆయన ధ్వజమెత్తారు.
-విశాఖపట్నం,న్యూస్‌లీడర్

చలో విజయవాడ జయప్రదం చేయండి



దళితలపై దాడులను అరికట్టాలి

ఏఐడిఆర్ఎఫ్ జాతీయఅధ్యక్షుడు ఆనందరావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: దళితులపై దాడులను అరికట్టాలని ఈనెల 17తేదీన విజయవాడలో జరపబో తున్న మహార్యాలీ, ధర్నాలను జయప్రధం చేయాలని అఖిల భారత దళితహక్కుల సమితి జాతీయ అధ్యక్షుడు కందుల.ఆనందరావు పిలుపునిచ్చారు. గురువారం వీజెఎఫ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతదూ దళితులపై అనేకదా డులు జరుగుతున్నా టీడీపీ, బీజేపీ ప్రభుత్వాలు దోషులను శిక్షించడం, అరికట్టడం వంటివి చేయకుండా దళితులపై వివక్ష చూపుతున్నారన్నారు. జెర్రిపోతుల పాలెంలో సాక్షాత్తు టీడీపీ నాయకులే దళిత మహిళను వివస్త్రను చేసిన వారిపై చర్యల్లేవన్నారు. తోటత్రి మూర్తులు చేయించిన ఘటన,లక్ష్మింపేటఘటన, గొట్టిపాడు తదితర ఘటనలపై విచారణలేదు. చర్యల్లేవు. ప్రభుత్వం దళితులపై చూపిస్తున్న వివక్షతకు వ్యతిరే కంగా ఏఐడిఆర్ఎఫ్, వామపక్షాలు, దళితసంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో పెద్దఎత్తున మహార్యాలీ, ధర్నా ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్రంలో వున్న దళితులంతా ఏకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో దళితనాయకులురామ చంద్రరావు, అప్పారావు, రామకృష్ణ, అప్పలకొండ, కోటీశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ చిట్స్‌బాధితులపై పోలీసుల జులుం



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: వీఆర్ చిట్స్‌లో కష్టపడి దాచుకున్న సొమ్మును డిపాజిట్ చేసిన పాపానికి ఆత్మహత్యే శరణ్యమని బాధితుడు సిరుపూరు. గణేష్‌కుమార్ ఆవేదన చెందాడు. వీర్ చిట్స్ బాధితులకు పరిహారం అందించేందుకు పోలీస్‌క్లబ్ లో గురువారం శిభిరం ఏర్పాటుచేశారు. కంచరపాలెంలో వీఆర్ చిట్స్ పేరిట నిర్వహించిన సంస్థ దివాలా తీయగా బాధితులకు పరిహారం అందచేయ మని కోర్టు ఆదేశాలి వ్వడంతో సంబందిత అది , కారులు బాధితులనుంచి పైర్తి వత్రాలను స్వీకరించి నగ దు బట్వాడా చేస్తున్నారు. సుమారు 80శాతం వరకూ బాధితులకు పరిహారం అందగా మిగిలిన వారికి ఈశిభిరంలో అంద జేయడానికి ఏర్పాట్లు చేశారు. అధికారులు, న్యాయమూర్తి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పర్యవేక్షణలో చనిపోయిన వారి లీగలెయిర్, భర్త్‌సర్టిఫికెట్ తదితర అంశాలను పరిశీలించి పూర్తి స్థాయిలో అదరు బాండ్‌సొమ్ముకు అర్హుడైన వారికి నగదు అందజేస్తు న్నారు.. ఈసందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ వీఆర్ చిట్స్ యాజమాన్యానికి సీబీసిఐడీ విభాగంలో పనిచేస్తున్న డీఎస్పీ స్థాయి అధికారి వైపి. నాయుడు తమను బెదిరిస్తున్నాడని, సాక్షాత్తు కోర్టులోనే 'మీకు ఈడబ్బులు ఇవ్వడమే ఎక్కువ ఇంతకంటే రావు నచ్చింది చేసుకోండి' అన్నాడన్నారు. కోర్టుతీర్పుప్రకారం 12నుంచి 21శాతం వరకూ వడ్డీతో కలిపి బాధితులకు చెల్లించమని వున్నా అధికారులు కేవలం అసలుసొమ్ముమాత్రమే చెల్లిస్తున్నారన్నాడు. కవరేజీకి వెళ్ళిన మీడియా ముందే బాధితుడు గణేష్‌కుమార్ ని డిఎస్పీ వైపి.నాయుడు బెదిరించడం గమనార్హం. గురువారం బంద్ కావడంతో బాధితులు కొద్దిమందే శిభిరానికి హాజరయ్యారు.



కోర్టు తీర్పు భేఖాతర్

ఆత్మహత్యే శరణ్యం....

బాధితుడు గణేష్‌కుమార్

Dwaraka

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

బ.నవమి మ 12:18 వరకు
అనురాధ సా.16:44 వరకు
వర్జ్యం రా.11:10 నుండి 12:49 వరకు
దు.ము: ప. 8-40 నుండి 9-35 వరకు
పు.దు.ము: మ. 12-31 నుండి 1-21 వరకు
రా.కా: ప 10-41 నుండి 12-13 వరకు

మోదీ ఆంధ్రా పాట!

వాజపేయి ప్రభుత్వం మూడు రాష్ట్రాలను విభజించినా ఒక్క సమస్య రాలేదని,తెలంగాణ ఏర్పాటులో తొందరపాటుగా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం వల్ల సమస్యలు వస్తున్నాయనేది మోదీ వాదన. కానీ వాజపేయి ప్రభుత్వం ఆ మూడు రాష్ట్రాలతో పాటే తెలంగాణను కూడా ఏర్పాటు చేయకుండా, ఆంధ్ర లాబీ ఒత్తిడికి లొంగిపోయి తెలంగాణ ప్రజలను మోసం చేసిన సంగతేమిటి? **2004** ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఆ తరువాత కాలంలో కేసీఆర్ దీక్ష సందర్భంగా నిండు సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఆంధ్రా లాబీ ఒత్తిడి మూలంగా చివరిక్షణం వరకుసాగదీయడం- తొందరపాటు చర్యనా! పార్లమెంటు వంటి అత్యున్నత వేదికపై బడ్జెట్‌పై ప్రధాని మోదీ తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతినేవిధంగా, సీమాంధ్ర పెత్తందార్ల గొంతు వినిపించడం తీవ్ర అభ్యంతరకరం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం, ఇటీవలి ఎన్నికలలో బీజేపీ ప్రాభవం తగ్గిన సూచనలు కనిపించడం మోదీపై ఒత్తిడిని పెంచి ఉంటాయి. ఐదేండ్ల పాలనలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలేమిటనే ప్రశ్న తలెత్తకుండా, ఈ పాపమంతా కాంగ్రెస్‌దే అంటూ ఆ పార్టీ మీదికి నెట్టడం ఆయన వ్యూహం అయి ఉంటుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేదని ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, టీడీపీ మీద ఆ రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఒత్తిడి ఆ రెండు పార్టీలపై తీవ్రంగానే ఉన్నది. ఈ అంశం నుంచి దృష్టి మరల్చడానికి రెండు పార్టీలు పార్లమెంటు వేదికగా ఆడిన రసవత్తర నాటకాన్ని ఆంధ్ర ప్రజలే కాదు, దేశమంతా తిలకించారు. ఈ విచిత్ర విన్యాసాలను ఏపీ ప్రజలు నమ్ముతారా లేదో కానీ, వారిని మెప్పించే క్రమం లో ప్రధాని పార్లమెంటులో తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం మాత్రం సమర్థనీయం కాదు. మోదీ కాంగ్రెస్‌ను విమర్శించినట్టు కనిపిస్తున్నా, సీమాంధ్ర పాలకవర్గాల మెప్పుకోసం, రాష్ట్ర విభజనను తప్పుపట్టారనేది స్పష్టం. కేంద్రం ఏపీ అభివృద్ధి కోసం ఎంత తోడ్పాటు అందించినా తెలంగాణ ప్రజలకు అభ్యంతరం లేదు. ఏపీ అభివృద్ధి చెందితే తాము హర్షిస్తామని చెప్పడం ద్వారా తెలంగాణ నాయకులు పెద్దమనుసును చాటుకున్నారు. పలు సందర్భాలలో ఏపీకి మద్దతు ప్రకటించారు. ఇదే రీతిలో ప్రధాని కూడా దేశంలోని అన్ని రాష్ట్రాలను తనవిగా భావించాలని తెలంగాణ ప్రజలు కోరుకోవడంలో తప్పులేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఆంధ్రా పెద్దలు అనేక హేతు విరుద్ధమైన వాదనలను ముందుకు తెస్తూ, తప్పుడు ప్రచారం సాగించారు. ప్రధాని నోటి వెంట ఇవే మాటలు వెలువడ్డాయి. వాజపేయి ప్రభుత్వం మూడు రాష్ట్రాలను విభజించినా ఒక్క సమస్య రాలేదని, తెలంగాణ ఏర్పాటులో తొందరపాటుగా, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించడం వల్ల సమస్యలు వస్తున్నాయనేది మోదీ వాదన. కానీ వాజపేయి ప్రభుత్వం ఆ మూడు రాష్ట్రాలతో పాటే తెలంగాణను కూడా ఏర్పాటు చేయకుం దా, ఆంధ్ర లాబీ ఒత్తిడికి లొంగిపోయి తెలంగాణ ప్రజలను మోసం చేసిన సంగతేమిటి? **2004** ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఆ తరువాత కాలంలో కేసీఆర్ దీక్ష సందర్భంగా నిండు సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ఆంధ్రా లాబీ ఒత్తిడి మూలంగా చివరిక్షణం వరకు సాగదీయడం- తొందరపాటు చర్యనా! తెలంగాణ ఏర్పాటు అనివార్యమైన దశలో, టీడీపీ లాబీని నెత్తికెక్కించుకొని వారిని ఒప్పిస్తేనే మద్దతు ఇస్తామంటూ అడ్డుపడ్డది బీజేపీ పెద్దలే కాదా? వారి కోర్కెలు తీర్చే క్రమంలోనే గతంలో ఏ రాష్ట్ర విభజన సందర్భంగా లేని నిరేతుక అంశాలను విభజన చట్టంలో చేర్చవలసి వచ్చింది. ఇప్పటికీ విభజన సమస్యలు తీరకపోవడానికి కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ కూడా బాధ్యత వహించాల్సిందే. పెప్పర్ స్ప్రే చిమ్మడం వంటి అనయ్యపు చేష్టల వల్ల ప్రపంచవ్యాప్తంగా నవ్వులపాలు కావలసి వచ్చింది. సీమాంధ్ర సభ్యులు కుచేష్టలకు పాల్పడకుండా అదుపు చేసే బాధ్యత బీజేపీకి లేదా? తలుపులు మూయవలసి రావడం ఒక ప్రాంతీయ లాబీని అదుపు చేసి, ధర్మాన్ని కాపాడలేని జాతీయ పార్టీల బలహీనతకు నిదర్శనం. తెలంగాణ బిడ్డయైన అంజ య్య నిరాడంబరతను, మాట తీరును అవేవనిగా అవమానించింది ఆంధ్రా నాయకులు, వారి పత్రికలు. ఆయనను గద్దె దింపడానికి ఆంధ్రా లాబీ చేసిన కుట్రపూరిత ప్రచారమే రాజీవ్ గాంధీ అనుచిత ప్రవర్తనకు దారితీసింది. తమ వ్యాపార, రాజకీయ అవసరాల కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించుకున్న ఆంధ్రా పాలకవర్గం, దీనికి ఆత్మగౌరవమనీ, అంజయ్య కోసమని చెప్పుకుంటే చిన్నపిల్లలు కూడా నమ్మరు. సీమాంధ్రకు కాంగ్రెస్ ద్రోహం చేసిందనే సందేశాన్ని ప్రధాని నోటి ద్వారా అందించడం ఆంధ్ర లాబీ ఉద్దేశం. సీమాంధ్ర సంగతేమో కానీ తెలంగాణకు మాత్రం కాంగ్రెస్, బీజేపీ- రెండూ మో సం చేశాయి. నెహ్రూ హయాంలో - తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, ఆంధ్ర లాబీయింగ్‌కు తలొగ్గి బలవంతంగా విలీనం చేశారు. సొంత రాష్ట్రాన్ని పునరుద్ధరించాలని ఉద్యమించినందుకు ఇందిరాగాంధీ హయాంలో పిట్టల్లా కాల్చి చంపేయడం తెలంగాణ చరిత్రలోనే ఒక పెద్ద విషాదం. ముల్కీ రూల్స్ రద్దు వంటి అనేక తెలంగాణ వ్యతిరేక నిర్ణయాలను కేంద్రం తీసుకున్నది.

ప్రధాని పకోడీ ఉద్యోగాలు



*ఉద్యోగ కల్పన విషయంలో ప్రధాని వ్యాఖ్యలపై సర్వత్రా దుమారం చెలరేగ్గా, నిరుద్యోగులను అవహాస్యం చేయడంపై తప్పు ఒప్పుకొని లెంపలేసు కొని జాతికి క్షమాపణలు చెప్పాల్సిన బీజేపీ, పార్లమెంట్ సాక్షిగా సమర్థించుకోవడం మరీ దారుణం. అధికారపార్టీ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం రాజ్యసభలో చేసిన తొలి ప్రసంగంలో ప్రధాని 'పకోడీ' వ్యాఖ్యలు సరైనవేనని కితాబిచ్చారు. నిరుద్యోగులు ఖాళీగా ఉండే బదులు సాయంత్రం వేళల్లో పకోడీలు అమ్ముకొని ఎంతోకొంత సంపాదించడం మంచిదేని ఉద్బోధించారు. బీజేపీ నాయకుల వాలకం చూస్తుంటే నిరుద్యోగులను వీధులపాల్జేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఉపాధి కల్పనపై **2015-16**లో వచ్చిన ప్రభుత్వ సర్వే ప్రకారం దేశంలో పని చేయగలిగే వారి (వర్క్‌ఫోర్స్)లో సగం మంది నిరుద్యోగులే. అంటే **120**కోట్ల జనాభాలో **60**కోట్ల మంది ఉపాధి రహితంగా కొట్టుమిట్టాడు తున్నారన్న మాట.*


ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఒక ప్రయివేటు చానల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ రోడ్ల పక్కన పకోడీలు అమ్ముకోవడం కూడా స్వీయ ఉద్యోగమేనని సెలవిచ్చారు. పకోడీలు అమ్ముకునే వ్యక్తి రోజుకు తక్కువలో తక్కువ రూ.200 సంపాదిస్తాడనీ చెప్పుకొచ్చారు. ఈ ఉద్యోగాల లెక్కలు ఏ పుస్తకాల్లోనూ ఏ కాగితాల్లోనూ నమోదు కావన్నారు. ప్రధాని ఉద్బాటన మేరకు వీధుల వెంట పకోడీలు, బజ్జీలు, పునుగులు అమ్ముకునేవారు, చిన్న చిన్న సామాను విక్రయించి ఏ పూటకాపూట పొట్టపోసుకునే అల్పాదాయ జీవులందరూ ఉపాధి పరులే. ప్రభుత్వం వల్లనే వారందరికీ సదరు ఉద్యోగాలొచ్చాయి మరి! ఉద్యోగాల కల్పనపై బాధ్యతాయుత స్థానంలో ఉన్న మోడీ ఈ విధమైన ప్రకటన చేయడం విషాదం. మూడున్నరేండ్ల పాలనలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో ఎన్‌డీఏ సర్కారు ఘోరంగా వైఫల్యం చెందిందనడానికి పకోడీ వాలాలపై ప్రధాని వక్కాణింపు తిరుగులేని సాక్ష్యం. కాంగ్రెస్ పాలనలో దేశం సర్వనాశనమైందని నిరుద్యోగం పెరిగిందని తాము భిన్నమైన వారమని ఎన్నికల్లో తూలనాడిన మోడీ, తామొస్తే ఏడాదికి రెండు కోట్ల కొత్త ఉద్యోగాలిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ వాగ్దానం నెరవేర్చడంలో ఘోరంగా వైఫల్యం చెందారు. తీరా ఎన్నికల ఏడాదిలో పద్నాక పకోడీ వాలాల సృష్టి సైతం తమ ప్రభుత్వ ఘనతగా నిస్సిగ్గుగా చాటుతున్నారు. సర్కారు వైఫల్యం నుంచి ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగ యువతను పక్కదారి పట్టించేందుకు పకోడీ పంచాంగ శ్రవణాన్ని ఆలాపిస్తున్నారు. బీజేపీ సర్కారు తమకు నిజంగానే ఉద్యోగాలిస్తుందేమోనని కండ్లల్లో వత్తులేసుకొని కొన్నేండ్లుగా ఎదురు చూస్తున్న కోట్లాది మంది నిరుద్యోగుల్లో ప్రధాని పకోడీ సూత్రీకరణపై సహజంగానే ఆగ్రహావేశాలు మిన్నంటాయి. ఆదివారం మోడీ ర్యాలీ సందర్భంగా బెంగళూరు నగరంలో విద్యార్థులు పకోడీలు అమ్మి నిరసన తెలిపారు. పకోడీల అమ్మకమూ స్వయం ఉపాదేనన్న ప్రధాని ఉవాచ నిరుద్యోగులపై సంధించిన క్రూరమైన జోక్ అని సీపీఐ(ఎం) ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత చిదంబరం అయితే వీధుల్లో అడుక్కుతినే వారు కూడా మోడీ సర్కారు దృష్టిలో ఉద్యోగులేనని ఘాటుగా విమర్శించారు.

ఉద్యోగ కల్పన విషయంలో ప్రధాని వ్యాఖ్యలపై సర్వత్రా దుమారం చెలరేగ్గా, నిరుద్యోగులను అవహాస్యం చేయడంపై తప్పు ఒప్పుకొని లెంపలేసు కొని జాతికి క్షమాపణలు చెప్పాల్సిన బీజేపీ, పార్లమెంట్ సాక్షిగా సమర్థించుకోవడం మరీ దారుణం. అధికారపార్టీ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం రాజ్యసభలో చేసిన తొలి ప్రసంగంలో ప్రధాని 'పకోడీ' వ్యాఖ్యలు సరైనవేనని కితాబిచ్చారు. నిరుద్యోగులు ఖాళీగా ఉండే బదులు సాయంత్రం వేళల్లో పకోడీలు అమ్ముకొని ఎంతోకొంత సంపాదించడం మంచిదేని ఉద్బోధించారు. బీజేపీ నాయకుల వాలకం చూస్తుంటే నిరుద్యోగులను వీధులపాల్జేసేందుకు కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఉపాధి కల్పనపై 2015-16లో వచ్చిన ప్రభుత్వ సర్వే ప్రకారం దేశంలో పని చేయగలిగే వారి (వర్క్‌ఫోర్స్)లో సగం మంది నిరుద్యోగులే. అంటే 120కోట్ల జనాభాలో 60కోట్ల మంది ఉపాధి రహితంగా కొట్టుమిట్టాడు తున్నారన్న మాట. వీరిలో 41శాతం మంది చిన్న చిన్న పనులు చేసుకోవడం ద్వారా నెలకు రూ.ఐదు వేల వరకు సంపాదిస్తున్నారు. అటువంటి వారి వార్షిక ఆదాయం రూ.60 వేలు. ప్రజలు ఇలాంటి అల్పాదాయ వనరులపై ఆధారపడటానికి కారణం ప్రభుత్వరంగంలో ఉద్యోగాల భర్తీ నిలిచిపోవడమే. ప్రయివేటురంగంలో అరకొరగా తక్కువ వేతనాలతో ఉద్యోగులను నియమించుకుంటున్నారు. ప్రభుత్వేతర సంఘటిత రంగంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ ప్రాతిపదికన అదీ స్వల్ప సంఖ్యలో ఉపాధి దొరుకుతోంది.

ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా-ఉదారవాద విధానాల మూలంగా జరుగుతున్న అర్థికాభివృద్ధి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచట్లేదు. పెద్ద నోట్ల రద్దు ఉద్యోగావకాశాలను ఘోరంగా దెబ్బతీసింది. గ్రామీణ ప్రాంతాల్లో అసలే ఉపాధి అవకాశాలు తక్కువ. పెద్ద నోట్ల రద్దు వలన వాటికీ కోత పడింది. తయారీ రంగ వృద్ధి వెనకపట్టు పట్టింది. దీంతో కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. వారి చేరికతో నిరుద్యోగ సైన్యం ఇంకా పెరుగుతోంది. స్వయం ఉపాధి రుణాల కోసం సర్కారు అట్టహాసంగా అమలు చేస్తున్న ముద్రా పథకంలో 90శాతం మంది లబ్ధిదారులకు రూ.50 వేల లోపు లోను రావడం కనాకష్టంగా ఉంది.

ఈ స్వల్ప పెట్టుబడితో స్వయం ఉపాధి ఎంతమాత్రం సాధ్యం కాదు. ఉద్యోగాల కల్పన కోసమంటూ పెట్టుబడుల కోసం మోడీ తిరిగినన్ని దేశాలను ఏ ప్రధానీ తిరగలేదు. అయినా పెట్టుబడులొచ్చింది లేదు. ఈ కఠోర సత్యం ఇటీవల సర్కారు విడుదల చేసిన ఆర్థిక సర్వేలో నిక్షిప్తమైంది. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటివి ప్రచారానికే పనికొచ్చాయి. ప్రభుత్వ వైఫల్యాల మూలంగా ఉపాధి కోసం కోట్లాది మంది నిరుద్యోగులు నిరీక్షిస్తుండగా పకోడీలు, కూరగాయలు అమ్ముకోవాలని ప్రధానే సలహా ఇవ్వడం దుర్మార్గం. యువతను వంచించిన బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు తొందర్లోనే ఉంది.

బుద్ధుడు సందేశాలు



అహంకార భావంతోనే ప్రపంచం ఏర్పడుతుంది

యజ్ఞాలు, తపస్సు చేసే బదులు ఉన్నతమైన నిర్వాణాన్ని అన్వేషిస్తున్నాను. సత్యం యొక్క వెలుగు నాకు కనిపించింది. అగ్నిని పూజించడం మానివేశాను." అక్కడ చేరిన వారం దరూ బౌద్ధ సిద్ధాంతాన్ని స్వీకరించదానికి సిద్ధంగా ఉన్నారని గుర్తించి బుద్ధుడు బింబిసా రునితో ఇలా అన్నాడు:

"అహంకార స్వభావం తెలిసినవాడు, ఇంద్రియాలు ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకొన్న వాడు స్వార్థానికి తావివ్వడు. అంతమెరుగని శాంతిని ఆర్జించుకొంటాడు. ప్రపంచం అహంకార భావనను పట్టుకొని ఉంటుంది. దాని నుంచే భ్రమాత్మకమైన జ్ఞానం పుడుతున్నది. కొందరు ఈ అహంకారం మరణానంతరం కూడా ఉంటుంది అంటారు. కొందరు, 'లేదు, నశిస్తుంది' అంటారు. వారు చెప్పేదీ వీరు చెప్పేదీ కూడా పొరపాటే. ఎందుకంటే అహంకారం నశించేది అయితే వారి కృషి ఫలితం కూడా నశిస్తుంది. కొంతకాలం తర్వాత మిగిలేది ఏమీ ఉండదు. పాపమైనా పుణ్యమైనా లెక్కజేయనవసరం లేదు. అహంకారం నుంచి ఇలాంటి ముక్తివలన ప్రయోజనంలేదు.

"అహంకారం నశించదు అనే వాదం నిజమైతే పుట్టుక చావూ లేని ఒక వ్యక్తిత్వం జీవన్మరణాల మధ్య కొనసాగుతున్నదని అనుకోవాలి. అహంకారం అలా శాశ్వతమైనది అనుకుంటే అది పరిపూర్ణమైనది కావాలి. మన కర్మల ద్వారా దాన్ని పరిపూర్ణం చేయజాలమన్నమాట. నాశనంలేని శాశ్వ తమైన అహంకార తత్వాన్ని ఎన్నడూ మార్చ లేమన్న మాట. నీతి, లక్ష్యాలు, ముక్తి ఇవన్నీ అనవసరమైన వస్తుజాల మవుతాయి. కాని మనం ఆనందాన్ని విషాదాన్ని జీవితయానంలో గుర్తిస్తున్నాం.

ఎక్కడా స్థిరత్వ సూచనలు లేవు. మన కర్మలను ఆచరించే శాశ్వత తత్వం లేక పోతే అహంకారమనేది ఉండదు.మన పనుల వెనుక చేయించే వాడెవడూ ఉండదు. జ్ఞానాన్ని ఇచ్చే జ్ఞాని ఉండదు.

మనల్ని నడిపించే యజమాని ఉండదు. "నేను చెప్పేదాని మీద ధ్యాస పెట్టి వినండి. ఇంద్రియాలు విషయా లను కలుస్తాయి. ఆ కలయిక వలన అను భూతులు కలుగుతాయి. వాటినుంచి స్మృతులు ఏర్పడుతాయి. సూర్య కిరణాలను భూతద్దంలో నుంచి ఒక బిందువుపై కేంద్రీకరిస్తే అగ్ని పుడుతుంది. అలాగే ఇంద్రియాలు విషయా లతో ఐక్యమైనందున కలిగే అనుభూతుల నుంచి మనస్సు పుడుతున్నది.

దిన ఫలాలు

శుక్రవారం -9-2-2018

మేషం: చేపట్టిన ప్రాజెక్టులు, కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు తప్పవు. కొత్త మిత్రుల పరిచయం ఉంది. మీ మాటకు విలువ పెరుగుతుంది.

వృషభం: ముఖ్యమైన వ్యవహారాలను సకాలంలో పూర్తిచేస్తారు .సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. కుటుంబంతో సంతోషంగా గడుపుతారు.

మిథునం: కుటుంబంలో సమస్యలు ఎదురైనా చాకచక్యంగా అధిగమిస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. మిత్రులతో ఏర్పడిన విబేధాలను పరిష్కరించుకుంటారు.

కర్కాటకం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి.

సింహం: చేపట్టిన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురవుతాయి. దూరప్రాంతాల నుంచి అందిన వార్త కుటుంబంలో ఆనందం కలిగిస్తుంది. అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం.

కన్య: దూరప్రాంతాల నుంచి అందిన ఓ సమాచారం కుటుంబంలో సంతోషం నింపుతుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి కీలక సమాచారం .

తుల: సంతానం విషయంలో శుభవార్తలు వింటారు. చేపట్టిన పనులు సజావుగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధిస్తారు.ఆకస్మిక ధనలాభం.

వృశ్చికం: బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది.

ధనస్సు: విద్యార్థులు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా తెలివిగా పరిష్కరిస్తారు. ఉద్యోగులకు స్వల్ప మార్పులు ఉంటాయి.

మకరం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. వాహనయోగం ఉంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దిశగా సాగుతాయి.

కుంభం: కొత్త పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. స్థిరాస్తి వివాదాలకు పరిష్కారం లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి.

మీనం: ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తెలివిగా అధిగమిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు.

ఆరోగ్యం



తొక్కలని తీసిపారేస్తే ఎలా!


ఇంట్లో రకరకాల కూరగాయూ, పండ్లని తొక్కలు తీసి ఉపయోగించు కుంటాం. అయితే వాటిని పడేయకుండా ఇలా ఉపయోగించుకుంటే బాగుంటుంది.

బంగాళాదుంపలు: వీటి తొక్కల్లో విటమిన్ సి అధికం. వీటిని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి తీసి కళ్ల మీద ఉంచుకొని, పావుగంటయ్యాక తీసేసి కళ్లను శుభ్రం చేసుకుంటే మంచిది.

అరటి: ఈ పండు తొక్కలతో దంతాలను శుభ్రం చేసుకుంటే, తెల్లగా మారతాయి. వీటి ద్వారా దంతాలకు మెగ్నీషియం, మాంగ నీసు, పొటాషియం అంది దృఢంగా ఉంటాయి.

కమలాఫలం: ఈ తొక్కల్ని గుమ్మాల వద్దా, వంటింట్లో, గదుల్లో ఉంచితే దుర్వాసన దూరమవుతుంది. ఈ తొక్కల్ని నీళ్లలో వేసి మరిగించి గది మధ్యలో ఉంచితే... పరిమళం వెదజల్లినట్టు మంచి వాసన వస్తుంది.

ఉల్లిపాయ: ఈ పొట్టును పారేయకుండా చెట్ల మొదళ్లలో వేస్తే.. మొక్కలకు సల్ఫర్ అందుతుంది. ఏపుగా ఎదుగుతాయి. పూలు కూడా బాగా పూస్తాయి.



ప్రతిరోజూ మధ్యాహ్నం, రాత్రి భోజనం అయిపోయాక, కొద్దిగా బెల్లం తినటం వలన శరీరంలో జీర్ణశక్తి పెరగటమే కాకుండా శ్వాస నాళాలు, ఊపిరితిత్తులు, ఆహారనాళాలు శుద్ధి పడి, రక్తం కూడా వృద్ధి చెందుతుంది.

వేసవిలో నీటిలో కొద్దిగా బెల్లం వేసి కలిపి తాగితే శీరరంలో వేడి తగ్గుతుంది. సహజమైన తీపి ఉన్న బెల్లం శరీర శక్తిని చాలా వరకు పెంచుతుంది.

చరిత్రలో ఫిబ్రవరి 9



1939 : ప్రఖ్యాత ఛాయాచిత్రకారుడు బండి రాజన్ బాబు జననం (మ.2011).

1954 : ఒక మిలియనీర్, వ్యాపారవేత్త, ప్రేరణాత్మక ఉపన్యాసకుడు మరియు పరోపకారి క్రిస్ గార్డనర్ జననం.

1968 : ప్రముఖ భారతీయ సినిమా నటుడు రాహుల్ రాయ్ జననం.

1969 : బోయింగ్-747 విమానాన్ని మొదటిసారి పరీక్షించారు.

1976 : ప్రముఖ తెలుగు సినిమా నటుడు సుమంత్ జననం.

1996 : ప్రసిద్ధ సంగీతజ్ఞుడు మరియు వైణికుడు చిట్టిబాబు మరణం (జ.1936).

2008 : ప్రసిద్ధ సంఘ సేవకుడు మురళీధర్ దేవదాస్ ఆమ్టే (బాబా ఆమ్టే) మరణం (జ.1914).

1936 : నటుడు, రూపశిల్పి, లలిత కళా సమితిలో స్థాపక సభ్యుడు, రంగస్థల అధ్యాపకుడైన అడబాల జననం (మ.2013).

1936, ఫిబ్రవరి 9న తూర్పు గోదావరి జిల్లాలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు సత్యమ్మ, వెంకన్న నాయుడు. నాటకరంగానికి రూపశిల్పిగా సుపరిచితులు. ఆ శాఖలో లోతుపాతులు కూలంకషంగా, శాస్త్రీయ పద్ధతులలో అధ్యయనం చేసి నైపుణ్యం సంపాదించారు. జాతీయ స్థాయిలో నాటక విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఆహార్యంలో మెళకువలు బోధించారు. సీనియర్ మేకప్ ఆర్టిస్టులలో అడబాల ముఖ్యులు. ఈయన బి.ఏ పట్టభద్రుడు. డాక్టర్ గరికపాటి రాజారావు వద్ద నటనలోను, ఆదర్శ నాట్యమండలి, పాలకొల్లుకి చీఫ్ మేకప్ ఆర్టిస్టు అయిన మెషక్ వద్ద మేకప్‌లోనూ శిక్షణ పొందాడు. అడబాల బాల్యదశ నుండే నాటకాల్లో వేషాలు వేశారు. విద్యార్థి దశలో భమిడిపాటి ఇప్పుడు అనే నాటికలో శానయ్య పాత్ర ధరించి శభాష్ అనిపించుకున్నారు. 1940 నుంచీ పినిసెట్టి శ్రీరామమూర్తి నిర్వహించిన ఆదర్శ నాట్యమండలి పక్షాన ప్రదర్శించిన పల్లెపడుచు, అన్నాచెల్లెలు తదితర నాటకాల్లో పాల్గొన్నారు. మద్రాస్లో రైల్వేశాఖ ఉద్యోగం కె. వేంకటేశ్వరరావు శిక్షణలో ర.స.న సమాఖ్యలో ఫణి, రాగరాగిణి వంటి ప్రతిష్ఠాత్మక నాటకాలలో పాల్గొన్నారు. పలుచోట్ల ఉత్తమ నటుడిగానూ, హాస్య నటుడిగానూ బహుమతులు అందుకున్నారు. 1966లో సికింద్రాబాద్ వచ్చిన అడబాల 1967లో ఆంధ్ర లలిత కళాసమితిని స్థాపించిన వ్యవస్థాపక సభ్యులలో ఒకరయ్యారు. ఎ.ఆర్. కృష్ణ ఆధ్వర్యంలో చాలా నాటకాల్లో పాల్గొన్నారు. ఈయన మార్చి 14, 2013న మరణించారు.


తిరుమల చరితామృతం

భగవంతునికి పూర్వజన్మ జ్ఞానం వుంది. జీవులకు లేదు. దీనితో స్పష్టం అయ్యే ఇంకొక అంశం - భగవంతుడూ, జీవుడూ ఒక్కడు కాదని, వేరువేరని, అలాగే జీవుల విషయంలో కూడా. సాత్విక జీవులు, రాజస జీవులు, తామసజీవులు వేరు వేరు. ఆ విభాగమే కాదు, ఒక జీవికీ, ఇంకొక జీవికీ భేదం వుందని కూడా శాస్త్రం చెబుతుంది. అందుకే రకరకాల మోక్షాలు, లోకాలు, స్వర్గాలూ, నరకాలు... అంటే ఎవరి సాధనను బట్టి వారికి మోక్షమో, నరకమో/తిరిగి తిరిగి పుట్టి అనుభవించడమో! అందరూ సమానమై, అందరికీ ఒకే రకమైన మోక్షమయితే, సాధన చేయడం ఎందుకూ? వేదాలలో చెప్పిన విధినిషేధాలూ పాటించడం ఎందుకూ? సారూప్య, సామీప్య, సాలోక్యాది మోక్షాలెందుకూ? అంధతమస్సు లాంటి తిరిగి రాలేని నరకాలెందుకూ...? ఇవన్నీ జీవులకే కాని జడానికి, తేడా వుందని, ఒక జడానికి ఇంకొక జడానికి భేదముందని జ్ఞానం రావాలి. అంటే జీవికి, జీవికి భేదం, జీవికి, జడానికి భేదం - జడానికి జడానికి భేదం - జీవికి, భగవంతునికి భేదం - జడానికి, భగవంతునికి భేదం.. జీవి భగవంతుడు కాదు. కాని జీవిలో భగవంతుడుంటాడు. జడం భగవంతుడు కాదు జడంలో భగవంతుడుంటాడు అన్న జ్ఞానం శాస్త్రం ద్వారా తెలుసుకోవాలి.

అలాగే శాస్త్రం వివిధ జీవులలో తారతమ్యం చెబుతోంది. బ్రహ్మదేవుని వాయుదేవుల, గరుడ, శేష, రుద్రుల ఇంద్రాది దేవతల సాధన మనం చేయగలమా? మనలో కూడా అందరి భక్తి సమానం కాదు. అందరి సాధనా సమానం కాదు. మన స్వరూప యోగ్యతను బట్టి మన సాధన, మన సాధన బట్టే మనం పొందే మోక్షమో, నరకమో, యోగ్యతలు వేరు కనుక, మోక్ష నరకాలలో కూడా మన సాధనను బట్టి సుఖదుంఖాలు.. అంటే మోక్షంలో పొందే సుఖంలోనూ, దైత్యులు, తామసులు నరకాల్లో పొందే దు:ఖంలోనూ వారి వారి యోగ్యతానుసార హెచ్చుతగ్గుల తారతమ్యం వుందని శాస్త్రం చెబుతుంది.

భగవంతుడు నిరాకారుడూ, నిర్గుణుడూ అనేవారు కొందరు. వాళ్లే మళ్లీ ఆయననే కరుణించమని,అనుగ్రహించమని

భగవంతుడు సగుణుడు, నిర్గుణుడు కూడా..



వేడుకొంటారు. అనంతకళ్యాణ గుణపరిపూర్ణుడు అంటారు. సర్వేశ్వరుడు, సర్వాధారుడు, సర్వస్వతంత్రుడు.. ఇలా భగవంతుని గురించి ఎన్నో విశేషణాలు చెప్తారు. అవన్నీ గుణాలు కావాలి? మరి భగవంతుడు నిర్గుణుడు అని ఎందుకంటారు? ఆయనలో దుర్గుణాలు లేవు. అంతకంటే ముఖ్యంగా జీవులను సంసారబంధంలో కట్టిపడేసే సత్వ, రజస్, తమో గుణాలు భగవంతునికి వర్తించవు. మనలాగా ఆయన వాటికి బద్ధుడు కాదు. అందుకే ఆయనను నిర్గుణుడు అనేది అంతేకాని ఆయనకు గుణాలే లేవని కాదు. ఆ సద్గుణాలన్నీ ఆయనలో లేకపోతే ఆయనను కొలిచేవారె వరు? మరి భగవంతుడు నిరాకారుడా? అయితే మనం ఆరాధించే భగవద్రూపాల విషయమేమిటి? ఆయన సర్వాంతర్యామి, అన్ని రూపాలూ ఆయనవే. అన్ని నామాలూ ఆయనవే. కనుక ఈ ఇదమిత్థమైన రూపమొక్కటే ఆయనది అని చెప్పటానికి వీలుకాదు. అన్ని రూపాలూ ఆయనవే కనుక ఒక రకంగా నిరాకారుడు.

నేనే భగవంతుడిని అనడానికి, నాలో భగవంతుడున్నాడనటానికి చాలా వ్యత్యాసం వుంది. జీవులకూ భగవంతునికి చైతన్యం ఒకటిగా వున్నట్లనిపించినా ఎంతో భేదం ఉంది. అందరిలో వున్న చైతన్యాన్ని దృష్టిలో వుంచుకుని, అందరూ భగవద్రూపాలే, నేను పరబ్రహ్మను అనే తత్వం బహుళప్రచారంలో వుంది. అజ్ఞానినైన నాకూ, భగవంతునికి సామ్యం ఎలా? నేనే భగవంతుడినైతే, నాకు అజ్ఞానం ఎందుకు వచ్చింది. భగవంతుని ఆరాధించడం అంటే నన్ను నేను ఆరాధించడం కాదా? మరి మోక్షంలోఏ జీవి భగవంతుడవుతాడు (భగవంతునిలో ఐక్యం అవుతాడు) అని కొందరు నమ్మే తత్వం వుంది కదా! అంటే మోక్షంలో అందరూ సమానమని వారి అర్థం. మరి ఎవరి యోగ్యత/సాధన బట్టి వారికి వేరు వేరు మోక్షప్రాప్తి అని శాస్త్రం చెబుతోంది. కొందరికి సాలోక్యం, ఇంకొందరికి సారూప్యం, మరికొందరికి సామీప్యం.. ఇలా కొందరు తామసులకు అంధతమస్సు, అంటే మోక్షంలో కూడా యోగ్యతానుసారం తారతమ్యం ఒప్పుకోవాలి. అటువంటప్పుడు భగవంతునిలో ఐక్యం ఎలా?

శాస్త్రం -మోక్షం గురించి చెప్పేదేమిటి? జన్మరాహిత్యమే మోక్షం. జన్మలెందుకు వస్తాయి? కర్మఫలం అనుభవించి క్షయం కావటానికి అంటే కర్మఫలం వున్నంతవరకూ జన్మరాహిత్యం కాదు, శాస్త్రం జీవి మానవజన్మ ఎత్తినప్పుడు 14 సంవత్సరాల తర్వాత, ప్రతిరోజూ పది జన్మలెత్తినా క్షయం చేయలేనంత కర్మఫలాన్ని సంపాదిస్తాడు అని చెప్తుంది.

11న నూతన కార్యవర్గం ఎన్నికలు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి పట్టణ బాలకృష్ణ, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు పొలిమేర నాయుడు తెలిపారు. శ్రీ నూకాంబిక అమ్మవారి గుడి దగ్గర సమీపంలో మరిడిమాంబ అమ్మవారి ప్రాంగణంలో ఆ రోజు ఉదయం పది గంటలకు నూతన కార్యవర్గం ఎన్నికలు, పదకొండున్నర గంటలకు వనభోజనం (పిక్నిక్) ఏర్పాటు చేయడమైందన్నారను. నందమూరి వంశ అభిమానులు హాజరుకావాల్సిందిగా ఆయన కోరారు.

కేంద్రంపై ప్రజలు కన్నెర్ర

బందులో పాల్గొన్న సీపీఐ, సీపీఎం, వైసీపీ, కాంగ్రెస్, జనసేన


ర్యాలీ నిర్వహిస్తున్న డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్


అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న వైసీపీ నాయకులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
కేంద్ర ఆర్థికమంత్రి జెట్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రజలు గురువారం కన్నెర్ర చేసి తమ నిరసనను తెలిపారు. వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎంలు ముందుగా ఇచ్చిన పిలుపు మేరకు వైసీపీ, కాంగ్రెస్, జనసేన, మాజీ మంత్రులు దాడి వీరభద్రరావు, కొణతాల రామకృష్ణ వర్గీయులతో పాటు ఆటో యూనియన్, ముఠా యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఒక్క బస్సు కూడా కదలకుండా వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఉదయం ఐదు గంటలకు వెళ్లి ఎక్కడ బస్సులు అక్కడ నిలిపివేశారు. వ్యాపారులు, సినిమా థియేటర్లు కూడ బంద్‌కు సంపూర్ణ


గాజువాకలో..

మద్దతును తెలియజేసి బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు ఎ.బాలకృష్ణ, మళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని వీరన్నారు. విశాఖ ప్రజలు చిరకాల వాంఛ అయిన రైల్వేజోన్ ఇస్తానని ఎన్నికల ముందు మాటిచ్చి ఇప్పుడు మాట మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినప్పటికీ విభజన చట్టంలో మోదీ ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం ఆంధ్రా ప్రజలను మోసగించడమేనని బాలకృష్ణ, సత్యనారాయణ అన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం జరిగిందని విభజన చట్టంలో ప్రవేశపెట్టిన రైల్వేజోన్‌కు, ప్రత్యేక ప్యాకేజీకి, పోలవరంనకు నిధులు కేటాయింపులు చేయకపోవడం అన్యాయమన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హోదా కోసం అనేక సందర్భాల్లో పార్లమెంట్‌లో తమ సభ్యులచే ప్రస్తావించిన విషయాలను గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు చిత్తశుద్ధి ఉంటే తెలుగుదేశంపార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులను వారి పదవులకు రాజీనామా చేయించాలన్నారు. సొంత ప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇప్పటికైనా కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు ప్రజలతో కలిసి ఉద్యమం చేసేందుకు ముందుండాలని దిలీప్ అన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీలు మొక్కుబడి నిరసనలు తెలియజేస్తున్నారే గాని చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆరోపించారు. రైల్వేజోన్, ప్రత్యేక హోదా వచ్చే విధంగా అన్నిపార్టీలు కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఆసన్నమైందని పైడారావు అన్నారు. రైతు సంఘం నాయకులు విల్లూరి రాము మాట్లాడుతూ బడ్జెట్‌లో రైతులకు ఎటువంటి కేటాయింపులను ఇవ్వకపోవడం అన్యాయమని పెంచిన ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలని బంద్‌ను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు కడిమిశెట్టి రాంజీ (శ్రీరాములు), ఐఆర్ గంగాధర్‌లు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అమలుకాని హామీలను ఇచ్చి మోదీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తాత్సారం చేయడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ గద్దెనెక్కడం ఖాయమని రాంజీ, గంగాధర్‌లు తెలిపారు.

డైట్ కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ ఆధ్వర్యంలో....
అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపునకు మద్దతుగా డైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అభిమానులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను, తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉద్యోగులను, అలాగే కమర్షియల్ టాక్స్ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌పై వివక్ష చూపించి తెలుగు ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం అన్యాయమన్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రి అరుణ్‌జెట్లీ పక్క రాష్ట్రాల వారు విశాఖ రైల్వేజోన్‌కు ఒప్పుకోవడం లేదని సాకు చెబుతున్నారు హామీ ఇచ్చినప్పుడు పక్క రాష్ట్రాల వారు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు బీజేపీ ప్రభుత్వం ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ఈ ఉద్యమం ఇక్కడతో ఆగేదిలేదన్నారు. తక్షణమే విభజన చట్టంలో పొందుపరిచిన హామీలన్నింటిని నెరవేర్చి ఏపీకి న్యాయం చేయాలని కోరారు. కేంద్రంలో ఉన్న టీడీపీ మంత్రులు తక్షణమే వారి మంత్రి పదవులకు రాజీనామా చేయాలని, అలాగే రాష్ట్రంలో బీజేపీ మంత్రులు కూడా రాజీనామా చేసి వీరి యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష అని పార్టీలకు


గోపాలపట్నంలో..

సంబంధించిన విషయం కాదని బంద్‌కు బీజేపీ, తెలుగుదేశంపార్టీలు కూడా సహకరించి బంద్‌లో పాల్గొవాలని రత్నాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎంకు చెందిన పెంటకోట జగన్నాథం, బుద్ధ శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు కోన లక్ష్మణ, కోరుబిల్లి శంకరరావు, శ్రీరామదాసు అబ్బులు, తాకాశి వెంకటేశ్వర్లు, కర్రి సూర్యనారాయణ,వైసీపీ నాయకులు గొర్లి సూరిబాబు, నారిపిన్ని చంద్రశేఖర్, భీశెట్టిజగన్, అల్ల నాగేశ్వరరావు, కొల్లి రత్నకుమారి, మరిపల్లి శోభ, కుండల రామకృష్ణ, వేగి త్రినాథ్, మామిడి నూకరాజు, గైపూరి రాజు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన కోరుబిల్లి హరి, ఎగ్గాద భాస్కరరావు, గెంజి సత్యారావు, వెలుగుల బాబురావు, మొగలపల్లి సుబ్బారావు, తుట్టా రమణ, ఉండ్రు గోవింద్, దాడి యువసేన ప్రతినిధులు బొడ్డపాటి రాజారావు, భీశెట్టి కృష్ణ అప్పారావు, దొడ్డి రమణ, యల్లపు


ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు

శ్రీనివాసరావు (వైఎస్), విల్లూరి రాజశేఖర్, శిలపరశెట్టి బాబి, వామాల కాశీ, గిరి, శ్రీనివాసయాదవ్, పెద్ద సంఖ్యలో దాడి అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కార్మికసంఘం నాయకులు నిమ్మకాయల నర్సింహమూర్తి, నూకాంబిక ఆటో యూనియన్ నాయకులు పి.వెంకటరమణ, బి.వరప్రసాద్, బి.సింగ్, వై.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గట్టిబందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు....
బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గురువారం ఉదయం నుంచి అమరావతి డీజీపీ కార్యాలయం నుంచి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్‌కె షేక్ హుస్సేన్ సాహెబ్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేశారు. బంద్ జరుగుతున్న ప్రాంతాలను పర్యవేక్షించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పట్టణ సీఐ వై.మురళీరావు, మహిళా పోలీసుస్టేషన్ సీఐ ప్రసాదరావు, క్రైం సీఐ కోటేశ్వరరావు, ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు లక్ష్మణరావు, శ్రీనివాసరావులు ఆధ్వర్యంలో బంద్‌ను పర్యవేక్షించారు.

కేంద్రం నిర్ణయంపై ఎలమంచిలిలో నిరసనలు
కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిధులు కేటాయింపులో అన్యాయం చేయడంపై ఎలమంచిలిలో గురువారం పలు ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కారణంగా కళాశాలలు, పాఠశాలలకు సెలవులు ప్రకటించి విద్యార్థులు కూడా కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసన వ్యక్తం చేశారు. ఇదే మాదిరిగా ఎలమంచిలి పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు ప్లేకార్డులు పట్టుకొని నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆడారి వెంకట్, ఆడారి రమణ, మళ్ల జగన్, కౌన్సిలర్లు బొద్దేడ చంద్రరావు, పందూరి శ్రీను, పడాల సూరిబాబు, తెలుగు యువత నాయకులు సీయాద్రి శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఏడీలో.. బిజెపి ప్రభుత్వం ప్రజలకు మధ్య పెడుతుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఆంధ్రకు తీవ్ర అన్యాయం జరిగిందని వైకాపా 40వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి అన్నారు. ఈమేరకు సి.పి.ఎం, సి.పి.ఐ, వైకాపా సమైక్యంగా బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ నిర్వహించిన బందులో ఆయన పాల్గొని మర్రిపాలెం పరిసర ప్రాంతల్లో వ్యాపార సముదాయాలను మూసివేయించారు. కార్యక్రమంలో వైకపా నాయకులు నగర కమిటీ కార్యదర్శి షేక్.బాబ్జి, వార్డు బి.సి.సెల్ అధ్యక్షుడు రామారావు, మరే ఝాన్సీ, సుశీల, సి.పి.ఐ(ఎం) నాయకులు తోపుడు బంధ


ఎన్ఏడీలో..

అసోసియేషన్ అధ్యక్షుడు మూర్తి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

42వ వార్డులో.. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సరైన కేటాయింపులు చేయకపోవడాన్ని నిరసిస్తూ వామపక్షాలు గురువారం రాష్ట్రబంద్ చేపట్టాయి. వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీలతో సహా వివిధ సంఘాలు మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొన్నాయి. బంద్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఆందోళనకారులు బంద్ నిర్వహించారు. స్థానిక జీవీఎంసీ 42 వార్డు ఎన్.ఎ.డీ జంక్షన్‌లో టీడీపీ అధ్యక్షులు పెంటకోట త్రినాథరావు, కామాకుల నాగేశ్వరావు సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.


అచ్యుతాపురంలో..

67 వార్డు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో.. స్థానిక జీవీఎంసీ 67 వార్డు వైస్సార్సీపీ అధ్యక్షుడు చుక్క ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఎన్ఏడి జంక్షన్, బాజి జంక్షన్, బుచిరాజుపాలెం పరిసర ప్రాంతాల్లో దుకాణాలను మూసి వేశారు. రాష్ట్ర బంద్‌కు సహకరించాలని దుకాణదారులును వార్డ్ అధ్యక్షుడు కోరారు.

43 వార్డులో.. స్థానిక జీవీఎంసీ 43, 36 వార్డుల టీడీపీ అధ్యక్షులు శరగడం రాజశేఖర్, ఉమామహేశ్వరావు సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కంచరపాలెం జంక్షన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టి వినూత్నంగా సంఘీభావం తెలిపారు.

మల్కాపురంలో.. మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలో గురువారం బీజేపీ ప్రభుత్వం మొండి చేయి చూపడానికి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యమే కారణం ఇలా అయితే ఏ.పి.కి బిజెపి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేసింది. విశాఖకు రైల్వే జోన్ ప్రకటించకుండా తీవ్ర అన్యాయం జరిగింది. ఈ బంద్ వల్లన రాష్ట్రానికి విశాఖ కు నిధులు రాబట్టుకోవాలి. విశాఖ రైల్వే జోన్ సాధించుకోవాలి. వామ పక్షాలు ఆరోపించారు. మల్కాపురం బస్టాప్ వద్ద అరగంట సమయం లారీ, ఆటో, బైక్‌లను నిలిపి బంద్‌లో వామపక్షాలు, వైస్సార్‌సీపీ పాల్గొన్నారు.

గోపాలపట్నంలో.. విభజన హామీలను నెరవేర్చాలని బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని వామపక్షాలు చేపట్టిన బంద్‌కు వైసీపీ, కాంగ్రెస్ మద్దతు ప్రకటించి గురువారం బంద్ నిర్వహించారు. ముందుస్తు చర్యలుగా ప్రభుత్వం బస్సులు, స్కూళ్ళు సెలవులు ప్రకటించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు. గోపాలపట్నంలో ప్రత్యేక దళాలను మోహరింపజేసింది. డీసీపీ స్వర్ణముఖి, ఏసీపీ అర్జున్, సీఐ వైకుంఠరావు, ఎస్సైలు బందో బస్తు నిర్వహించి పరిస్థితిని అదుపులో ఉంచారు.

వైసీపీ ఆధ్వర్యంలో.. గోపాలపట్నం పెట్రోలు బంద్ కూడలిలో వైసీపీ నిరసన ప్రదర్శన చేసింది. ఎమ్మెల్యే వైసీపీ అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్ సారథ్యంలో బంద్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బలివాడ వెంకటరావు, వైకాపా నాయకులు దొడ్డి కిరణ్, అల్ల పైడిరాజు, వెంకటరెడ్డి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గాజువాకలో.. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు పారిశ్రామికవాడ ప్రజలు కదంతొక్కారు. అధికార, ప్రతిపక్ష నేతలు నాయకత్వంతో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక ప్యాకేజీకి నిధులు, ప్రత్యేక రైల్వేజోన్ ప్రకటన లేకపోవడంతో ప్రజా సంఘాలు ఒక్కసారిగా ఆందోళనకు దిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్ష, అధికార పక్షాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన ప్రజలు అగ్రహోదగ్రులయ్యారు. ప్రభుత్వం ముందుస్తుగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఈ ఆందోళన కార్యక్రమాల్లో టిడిపి నేతలు కరణం కనకారావు, పప్పు రాజారావు, ప్రసాదుల శ్రీనివాస్, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, బలిరెడ్డి నాగేశ్వరరావు, నల్లూరి సూర్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేతలు తిప్పల నాగిరెడ్డి, ఎం పరదేశి, సౌకత్ అలి, పెదరెడ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

తగరపువలసలో.. తగరపువలస జంక్షన్‌లో అఖిలపక్ష నాయకుల సమక్షంలో గురువారం బంద్ మొదలైంది. దుకాణాలు, ఆఫీసులు స్వచ్ఛందంగా మూసివేశారు. బంద్ ప్రశాంతంగా సాగింది.

అచ్యుతాపురంలో.. విశాఖ జిల్లా అచ్యుతాపురం మండలం కేంద్రంలో ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధనకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పాల్గొని ప్రసంగించారు. విభజన విభజన హామీల అమలులో అధికారంలో ఉన్న బిజెపి తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. పక్క రాష్ట్రాలకు చేసిన సహాయం కూడా తెదేపా అధికారంలో ఉన్నా ఏపీకి అందలేదన్నారు. ఏపీకి సహాయం చేసే వరకు పోరాడుతామన్నారు. ముఖ్యమంత్రి ఇరవై ఎనిమిది సార్లు సహాయం చేయాలని ఢిల్లీకి వెళ్లిన సహాయం అందలేదన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం చూసి కడుపు మంటతో ఆందోళన చేస్తున్న ట్లు వారు ప్రకటించారు.బిజెపి ఇప్పటికైనా కళ్లు తెరిచి ఏపీకి


అరకులో..

సహాయం చేయడానికి ముందుకురావాలని కోరారు. అచ్యుతాపురం మండలంలో బంద్ ప్రశాంతం ప్రత్యేక హోదా విభజన అమలు సాధనకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన బంద్ ప్రశాంతంగా ముగిసింది ఉదయం నుంచి సిపిఎం కార్యకర్తలు మండల కేంద్రంలో బంద్ జరిగేలా పని చేయగా వీరికి వైసీపీ కాంగ్రెస్ నాయకులు కూడా జత య్యారు షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వాహనాన్ని సిపిఎం కార్యకర్తలు అడ్డుకోవడంతో వీరిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.
సిపిఎం నేతలు వైయస్సార్ నేతలు ప్రత్యేక హోదా కోసం పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు రమేష్ సోమి నాయుడు బోడి పల్లి అప్పారావు పెంటయ్య గనగళ్ల రాములమ్మ పాల్గొన్నారు.

అరకులో.. అరకులోయలో గురువారం బంద్ నిర్వహించిన సందర్భంగా పోలీసులు అఖిలపక్ష నాయకులను వైకాపా నాయకులు సమన్వయకర్త చెట్టి ఫాల్గుణ, సీపీఎం నాయకులు పి బాలాదేవ్, సీపీఐ నాయకులు భూషన్‌లను అరెస్ట్ చేశారు.

జనసేన బైక్ ర్యాలీ



తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: బిజెపి వైఖరికి వ్యతిరేకంగా జనసేన ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. విభజన హామీలు తక్షణమే అమలు చేయాలని, మన రాష్ట్రానికి నిధులు కేటా యించాలని కోరుతూ గురువారం బైక్ ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాందాసు గోవింద్, భర్నికాన రాము, మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్, సందిన సునీల్, హరీష్ సురభి, వరహాలరాజు, పి.జె. జాన్ పాల్గొన్నారు.

దళిత సంక్షేమానికి తెదేపా పెద్దపీట

ఎమ్మెల్యే గణబాబు



ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
దళిత సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు అన్నారు. స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ ఎస్‌సి కాలనీలో జరిగిన దళితతేజం ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల అభివృద్ధికి తెదేపా అమలు చేస్తున్న కార్య క్రమాలను వివరించారు. దళిత వాడల్లో నివసిస్తున్న వారి సమస్యలను పరిశీలించి, వార్డులో పర్యటించి, వెంటనే పరిష్కరించేందుకే ఇంకా మిగిలిపోయిన సమస్యలనూ తెదేపా శ్రేణుల దృష్టికి తీసుకువచ్చి.. వెంటనే పరిష్కరించుకోవచ్చన్నారు. ఏప్రిల్ వరకూ అన్ని నియోజక వర్గాల్లోని కాలనీల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 75 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు, పెళ్లి కానుక, అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకం, ఎన్టీఆర్ విద్యోన్నతి తదితరాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో తెదేపాకు దళితవర్గాలు అండగా ఉండి.. తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే... రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను వారి అభ్యున్నతికే ఖర్చు చేస్తామని వివరించారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎస్సీ వర్గీకరణ విఫలమైన నేపథ్యంలో ప్రభుత్వం జీవో 25 ద్వారా జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల్లోని అందరికీ లాభం చేకూరేలా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎస్సీల అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. ఎస్సీలకు భూమితోపాటు వివిధ పథకాల్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి.. వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను వివరించారు. దళితతేజం తెలుగుదేశం విధి విధానాలు, కార్యశాల ఉద్దేశాలను వివరించారు. దళితవాడల్లో రచ్చబండ తరహాలో సమస్యలపై ఈ కార్యక్రమం ద్వారా చర్చించి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో స్థానికులు మహిళలు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమాంబ అమ్మవారి జాతర

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలో బవులవాడ గ్రామంలో దుర్గమాంబ అమ్మవారి జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా పూలమాలతో అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అధికసంఖ్యలో భక్తులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం జిల్లా స్థాయి గుర్రపు పందాలు నిర్వహించనున్నామని, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట్ని సరోజిని, టీడీపీ నాయకులు కోట్ని ఈశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోట్ని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీలకు మద్దతుగా టీడీపీ శ్రేణుల నిరసన



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆఖరు బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని గొంతెత్తి అరుస్తున్న ఎంపీలకు మద్దతుగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విభజన హామీలు నెరవేరుస్తామని, అమరావతి అపురూపంలో తీర్చిదిద్దుతామని, రైల్వేజోన్ ఇస్తామని నాలుగేళ్లకు బీజేపీ తెలుగుదేశాన్ని నమ్మించి మోసం చేసిందని పార్లమెంటులో మాట్లాడడానికి 2 గటలకు సమయం ఇవ్వాలని లేకపోతే కాంగ్రెస్‌కు పట్టిన గతే మాకు పడుతుందన్నారు. హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు మూర్తి యాదవ్, కేవీ బాలసుబ్రహ్మణ్యం, సత్తిరాజు, పిల్లల మాణిక్యం, దుద్దు రాము పాల్గొన్నారు.

విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలి

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
విభజన చట్టంలో పొందుపరిచిన హామీలన్నింటిని గత ఎన్నికల ముందు దేశ ప్రధాని నరేంద్ర మోదీ అమలుచేస్తానని హామీ ఇచ్చి ఆ హామీని నాలుగేళ్ళు అయినప్పటికీ నిలుపుకోకపోవడం అన్యాయమని స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పార్లమెంట్‌లో తెలుగుదేశంపార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా రాష్ట్రపార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అనకాపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఓపికగా ఎదురు చూశారని అయినప్పటికీ వారం రోజుల క్రితం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. టీడీపీ నాయకులకు, కార్యకర్తలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా మనస్థాపానికి గురి చెందారన్నారు. తక్షణమే లోటుబడ్జె ట్, రైల్వేజోన్ హామీలను ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రకటించాలని ప్రధాని మోదీని, కేంద్ర మంత్రులను ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ కష్టాలను తెలుసుకొని ఈ రాష్ట్రాన్ని బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం అసన్నమైందన్నారు. విభజన చట్టంలో హామీని వెంటనే నెరవేర్చని పక్షంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు సమైక్యాంధ్ర ఉద్యమాన్ని ఏ విధంగా చేశారో అదేవిధంగానే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పార్లమెంట్ సభ్యులు చేస్తున్న పోరాటాలకు సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బుధవారం పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగం ఆంధ్రప్రదేశ్ ప్రజలను మరింత ఆగ్రహానికి గురి చేసిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో అవంతి మహేష్, జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు, రాష్ట్ర ఏపీఎంఎస్ ఐడీసీ డైరెక్టర్ డాక్టర్ కెకెవీఏ నారాయణరావు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి, బీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), గొర్లిశేఖర్, వాకాడ కోటి, పలకా సత్యనారాయణ, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి, పచ్చికూర రాము, కొణతాల నూకునాయుడు, పొలిమేర ఆనంద్, గుత్తా ప్రభాకర్‌చౌదరి, బోడి వెంకటరావు, విల్లూరి పరమేశ్వరరావు (శిల్పి), వెదుళ్ల కనకారావు, తాడి రామకృష్ణ, బొద్దేడ మురళీ, దొడ్డి జగదీష్, కోట్ని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

విశాఖపట్నం | శుక్రవారం 9-2-2018

అనాధులకు అన్నదానం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ స్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివేకానంద అనాథశ్రమంలో ఉన్న అనాథలకు ఎస్ రామ కృష్ణ అన్నదానం జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కార్యక్రమం జరిపించిన వివేకానంద సంస్థలు ఆనవాయితీగా వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ అగర్వాల్, కుమార్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

టెక్కలిలో బంద్ ప్రశాంతం



టెక్కలి న్యూస్ లీడర్: టెక్కలిలో ఈరోజు బంద్ ప్రశాంతంగా కొనసాగింది. రాష్ట్రానికి బడ్జెట్‌లో కేంద్రం ఎటువంటి నిధులు కేటయించక పోవడంతో రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని అయినా సమర్ధవం తంగా నాలుగు ఏళ్లు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి పరిపాలించారు అని స్థానిక అంబేద్కర్ పార్క్ కూడలి నుండి ఎర్రంనాయుడు పార్క్ వరకు నిరసన ర్యాలి చేపట్టారు. టెక్కలి టిడిపి అధ్యక్షుడు భగాది శెశగిరిరావు, ఎంపిపి సుందరమ్మ పురుషోత్తం, హనుమంతు రామకృష్ణ,పంచాయతి సర్పంచ్ బెహరా కృష్ణవేణి కాళి, పొలకి సన్ముఖరావు. టిడిపి నాయుకులు. దోని కొండలరావు, గుంట బాబు రావు, గండి సూర్యనారాయణ,బెండి నాగు,దల్లి ప్రసాద్, మామిడి నారాయణ ,పెరా మురళీ దర్, కోళ్ల లవకుమార్,గండి చంద్రరావు, దుర్గరావు, శివ రాం,ససపలమురళీ,జీరు.వెంకటరెడ్డి,మలిపెద్ది మధు నిరసనలో పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సీపీ, సీపీఐ నేతల ముందస్తు అరెస్టు



ప్రత్యేక హెూదా,విభజన హామీలు నెరవేర్చాలని వైస్సార్సీపీ, సీపీఐ, నిర్వహించే బంద్‌కు ముందస్తుగా టెక్కలిలో వైస్సార్సీపీ నాయకులు చింతాడ.గణపతి రావు గారు, సత్తారు. సత్యంగారు, తల్లవాలస కృష్ణ టోకర నారాయణ, నంబూరి.షణ్ముఖరావు లను టెక్కలి పోలీస్ వారు అరెస్టు చేసారు.

బెల్టు షాపులపై దాడులు

గరివిడి, న్యూస్‌లీడర్ : పట్టణంతో పాటూ శివరాం గ్రామంలో ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యాన బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 మద్యం సీసాలు, 171 ఖైనా, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. శివరాంకు చెందిన ఎ.కోటేశ్వరరావు, ఎ.వెంకటరామయ్య, కె.అప్పారావు, గరివిడికి చెందిన నాగేశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుట్కా, ఖైనీ ప్యాకెట్లు పట్టివేత

బలిజిపేట,న్యూస్‌లీడర్ : మండలంలోని చిలకలపల్లిలో రూ.25 వేల విలువైన గుట్కాలు, ఖైనీలు ఆ గ్రామానికి చెందిన టి.అప్పారావు దుకాణంలో స్వాదీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీఎఫ్, ఈఎస్ఐ కొనసాగించాలి

విజయనగరరి, న్యూస్‌లీడర్ : సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న పీఎఫ్, ఇఎస్ఐను అమలు చేయకుండా జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.అప్పలసూరి విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు.ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం లేదని, 2017ఆగస్టు నుంచి ఉద్యోగుల జీతాలులో రికవరీ చేసిన ఉద్యోగుల వాటా మొత్తాన్ని వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయాలని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్కులర్ జారీ చేశారని తెలిపారు. తక్షణం సమస్యల పరిష్కారం కోసం అన్ని విభాగాల సంఘాలు, ఉద్యోగులు ఐక్యంగాపోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

సీపీఎస్ రద్దుకు 10న ధర్నా

విజయనగర, న్యూస్‌లీడర్ : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఈనెల 10న కలెక్టర్ కార్యలయం వద్ద ధర్నా చేపడుతున్నట్లు పెన్షన్ సాధన సమితి జిల్లా ఛైర్మన్ బిహెచ్ఆర్ ప్రభూజి పిలుపునిచ్చారు. ధర్నాలో సిపిఎస్ ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్‌జిఒ హెూమ్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు నష్టం కలిగించే సిపిఎస్‌ను అమలు చేయడం తగదన్నారు. దీన్ని కేంద్రం మీదకు నెట్టేసి నాటకాలు ఆడుతోందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్ హక్కును ప్రభుత్వాలు కాలరాయడం సరికాదన్నారు. 30ఏళ్ల పాటు సేవలందించిన ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత వారిని ఆదుకునేందుకు ఇచ్చే పెన్షన్‌ను కార్పోరేట్‌శక్తులకు అప్పగించడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సిపిఎస్‌ను రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సాధన సమితి నాయకులు ఆర్‌వి. రమణమూర్తి, కె.శేషగిరి, డి.ఈశ్వరరావు, వర్మరాజు, ఎద్దింటి అప్పారావు, ఎం. నాయుడు, రామరాజు, ఎం.చక్రవర్తి ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ సాధన సమితి ధర్నాను జయప్రదం చేయాలి



ధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న పెన్షన్ సాధన సమితి సభ్యులు

కోటబొమ్మాలి,న్యూస్‌లీడర్: ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎస్ ధర్నాను జయప్రదం చేయాలని పెన్షన్ సాధన సమితి సభ్యులు ఎర్నాగుల వాసుదేవరావు, జి.వి.రమణమూర్తిలు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్థానిక మండల రిసోర్స్ సెంటర్‌లో సిపిఎస్ ధర్నా కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గల ఉపాధ్యాయులు, ఉద్యోగులు సిపిఎస్ రద్దు కోసం చేసే ఈ ధర్నాలో అదిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. వీరితో పాటు గొండు నారాయణరావు, పల్ల కేశవరావు, మెండ గోవిందరావు, బి.సంతోష్‌కుమార్, ఆర్.రాంప్రసాద్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి సదస్సులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతినెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి ఓ సదస్సులో జస్టిస్ దుంపల ధర్మారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులలో నేరుగా పాల్గొని ఛైర్ పర్సన్ సీజీఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. విశాఖపట్నం/ జోన్-11 డివిజన్ (పెదగంట్యాడ), శ్రీకాకుళం (రణస్థలం), విజయనగరం (జామి), ఏలూరు (బీమడోలు), రాజమహేంద్రవరం/అమలాపురం (ముమ్మిడివారం) కార్యాలయాలలో తెలపవచ్చునని పేర్కొన్నారు. ఈ సదస్సులో సీజీఆర్ఎఫ్ కమిటీ సభ్యులు కె. బాలాజీ, టెక్నికల్ సభ్యులు పి.వి.రమణారావు, స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

టీడీపీ విజయానికి అందరూ కృషి చేయండి

ప్రభుత్వ విప్ రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రవికుమార్

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : అరకు పార్లమెంటరీ నియోజక వర్గంలోని అన్ని శాసనసభా స్థానాలు, అరకు పార్లమెంటు స్థానం ఈసారి కచ్చితంగా తెలుగుదేశం పార్టీ సాధించాలని ప్రభుత్వ విప్ కె.రవికుమార్ అన్నా రు. పార్వతీపురం ఐటీడీఏ కలెక్టరు క్యాంపు కార్యాలయంలో రెండు నియోజక వర్గాల నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా స్థానికసంస్థల శాసనమండలి సభ్యుడు శత్రుచర్ల విజయ రామరాజు కూడా పాల్గొన్నారు. అరకు పార్లమెంటరీ నియోజకవర్గంలో పార్టీ వ్యవహా రాలను చూసేందుకు తనకు, గిరిజన, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి ఆనందబాబుకు అధిష్టానం బాధ్యత అప్పగించిందన్నారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా కలిసి నడిచి పార్టీ విజయానికి ఇప్పటి నుంచే మార్గాన్ని సుగమం చేయాలన్నారు.

విజయవంతంగా "టెట్" నమూనా పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లాలో టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నమూనా పరీక్ష విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్ష విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ, అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం, సబ్బవరం, తగరపువలస 6 కేంద్రాల్లో సుమారు 1500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ఎన్ రాజు, కె సోమునాయుడు, నర్సింగరావు, ఆర్‌పి నాయుడు, శ్యామ్, నారాయణ, నానాజీ, రత్నాకర్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

ఉద్యమాన్ని అణిచివేతకు కుట్ర

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్: ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ శాంతియుతంగా దీక్ష చేస్తున్న మత్స్యకారుల ఉద్యామాన్ని అణిచివేసేందుకు కొన్ని అరాచక శక్తులు కుట్రపన్నాయని అందులో భాగంగానే తమ ఉద్యమాన్ని భగ్నం చేశాయని రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు సూరాడ రాజారావు, జిల్లా ప్రతినిధి ఎన్. ధనరాజ్, సంతబొమ్మాళి మండల మత్స్యకారుల సంఘం ప్రతినిధి శ్రీరంగం రాజులు ఆరోపించారు. పోరాటం చేస్తున్న మత్స్యకారుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఆందోళన శక్తులు ప్రేరేపణ మేరకు ఉద్యమాన్ని భగ్నం చేయటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

విజయనగరంలో బంద్ విజయవంతం

విజయనగరం, న్యూస్‌లీడర్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ తీరని అన్యాయం జరిగిందంటూ వామపక్ష పార్టీలు గురువారం పట్టణంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఉదయం నుంచి పట్టణంలోని పలు స్కూళ్ళను, వ్యాపార, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. అనంతరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట వామపక్ష పార్టీలన్నీ కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నేతలు మాట్లాడుతూ బడ్జెట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో ప్రధాని మోదీ ఆంధ్రాకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే పలు స్కూళ్ళ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు కూడా ర్యాలీలు చేసి నిరసన వ్యక్తం చేశారు.



వృద్ధులకు బట్టలు, పండ్లు అందజేస్తున్న దృశ్యం

వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ

విజయనగరం, న్యూస్‌లీడర్: విజయనగరం పట్టణంలో వృద్ధులకు పండ్లు, బట్టలు, తువ్వాళ్ళు, దుప్పట్లను వృద్ధమిత్ర కో-ఆర్డినేటర్లు పంపిణీ చేశారు. విజయనగరం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ హెచ్‌సి ఎస్.ఎన్. అంత్య, విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పీజీ జి. గౌరీ శంకర్ వృద్ధులకు ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పండ్లు, బియ్యం, తువ్వాళ్ళు, దుప్పట్లను పంపిణీ చేశారు. జిల్లా ఎస్పై జి. పాలరాజు స్ఫూర్తితో వృద్ధులకు, పేదలకు సాయ పడాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు పేదలకు,వృద్ధులకు పంచినట్లుగా తెలిపారు.

రానున్నది రాజన్న ప్రభుత్వమే


వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్: గ్రామాల్లో నిరుపేదలు, రైతులు సంక్షేమ పథకాలు కోసం ఆందోళన చెందవద్దని, ఏడాది కాలం ఓపిక పడితే మన రాజన్న ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అందరికీ పార్టీలకతీతంగా వాటిని అందించడం జరుగుతుందని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గత ఎన్నికల్లో అధికారం కోసం ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలు విసుగొందేలా చేసిన ఆయనకు రానున్న ఎన్నికల్లో ఓటర్లు తగిన తీర్పు ఇవ్వనున్నారన్నారు. మండలం, చిన్న హరిశ్చంద్రపురం లో నిర్వహించిన రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమానికి ధర్మాన ప్రసాదరావు, వైకాపా నేతలు తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, టెక్కలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త పేరాడ తిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వైకాపా పార్టీ జెండాను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఎస్. హేమసుందరరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు, వైకాపా నాయకులు గురువెల్లి కేశవరావు, బల్లి కామరాజు, ఉప్పాడ పూర్ణచంద్రరావు, మెట్ట శ్రీనివాసరావు, బగాది దివాకర్, ఉప్పాడ వనజాక్షి, ఉప్పాడ వెంకటప్పారావు, లకినేని సూర్యకాంతంచలం, ఉప్పాడ వైకుంఠరావు, షేక్ మహమ్మద్‌రాజు,అన్నెపు రామారావు, కవిటి రామరాజు, కాళ్ళ సంజీవరావు, దుబ్బ వెంకటరావు, పేడాద వెంకటరావు, కె.దాలెప్ప, రోణంకి మల్లేశ్వరరావు, రొక్కం తులసిదాస్, తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండలో మాట్లాడుతున్న ధర్మాన, తమ్మినేని తదితరులు

అలరించిన సినీ సంగీత విభావరి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరానికి చెందిన రాగమయి సాంస్కృతిక సంస్థ ప్రేమసమాజం ఆడిటోరియంలో సినీనటి కృష్ణకుమారి హిట్స్ 'ఏమని పాడెదనో' ఈవేల అను పేరిట సినీ సంగీత విభావరి జరిందీ. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దుగ్గవలస దివాకర్, మహ్మద్ ఖాన్, మంత్రి శ్యామ్ ప్రసాద్, తిలక్‌పట్నాయక్, సంస్థ కార్యదర్శి ఎం. మాధవరావు అలాగే అతిథుల చేతులమీదుగా జ్యోతి ప్రజ్వనల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సినీనటి కృష్ణకుమారి లేని సినీ రంగానికే తీరని లోటని ఆమే నటనతో ఎంతగానో ప్రేక్షకులను అలరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాయనీగాయకులు కందర్ప రాధ, ఎంకె ఖాన్, సూర్యప్రభ, ఉమాప్రియ, కోటేశ్వరరావు, శ్రీదేవి, ఎంఎస్ మాదవ్, రత్నకుమారి, పండరి కుమార్, సత్యవతి, పి.ఎస్.ఎన్.మూర్తి, ఎం. మాధవరావు, భయ్యా శ్రీనివాస్, ఎం.ఎస్. మాధవ్, సీహెచ్‌వి సత్యనారాయణ, దేవదాసు, ఆర్. శివరామప్రసాద్ మొదలగు వారు పాత పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. అలాగే ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కందర్పరాధ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన కళాకారులకు, కళాసంస్థకు, ప్రేక్షకులకు అభినందనలు తెలియజేస్తూ చివరిగా వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు.

టెన్త్‌లోమెరుగైన ఫలితాలకు కృషి

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : పలు కళాశాలల్లో చదువుతున్న సుమారు 64,568 మంది విద్యార్థులకు సుమారు రూ.30 కోట్ల బోధనా రుసుములు చెల్లించినట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారిణి ఖుష్బుకొఠారి తెలిపారు. స్థానిక సమీకృత వసతిగృహంలో విలేకరులతో మాట్లాడారు. ఇంకా రూ.15 కోట్ల బకాయిలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే ఖాతాలకు జమచేస్తామని స్పష్టం చేశారు. 2,200 మంది విద్యార్థులకు రూ.22 లక్షల ఉపకార వేతనాలు చెల్లించామని తెలిపారు. 8, 9వ తరగతులు చదువుతున్న వారికి రూ.వేయి చొప్పున ఖాతాలకు జమ చేశామన్నారు. జిల్లాలో 44 వసతిగృహాలు ఉన్నాయన్నారు. రానున్న పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. సహాయ బీసీ సంక్షేమాధికారి నరసింహం, సంక్షేమాధికారులు రామానందం, అప్పారావు, రామినాయుడు, దొరతో పాటు పలువురు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం

చీపురుపల్లి, న్యూస్‌లీడర్ : జిల్లాలోని చీపురుపల్లి, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, ఎస్.కోటల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. సాలూరు కళాశాలకు జిల్లాస్థాయిలో గుర్తింపుతో పాటు ప్రత్యేక హోదాలో ఉంది. ఈ కళాశాల ప్రధానాచార్యులు జి.ఎరుకనాయుడు జిల్లాలోని అన్ని కళాశాలల పర్యవేక్షణ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు ఇంటర్ తరువాత డిగ్రీ విద్యాభ్యాసానికి ఆసక్తి చూపుతున్నారు. గత రెండేళ్లగా ఇంజనీరింగులో ప్రవేశాలు తగ్గి డిగ్రీలో పెరిగాయి. ప్రస్తుతం జిల్లాలోని నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2వేలకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. వర్చువల్ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్యకు అవకాశం ఏర్పడింది. రాష్ట్రస్థాయిలో నిపుణులైన అధ్యాపకులతో ఆయా సబ్జెక్టుల పాఠ్యాంశాలను బోధిస్తారు. వీటిని ఆన్‌లైనులో వినే, చూసే అవకాశం ఉంటుంది.



8వ వార్డు ఆదర్శనగర్, శివాలయం పక్కన 14 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో చోడే వెంకట పట్టాభిరామ్ , బైరెడ్డి పోతనరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

-న్యూస్‌లీడర్, విశాఖపట్నం



మాట్లాడుతున్న మాజీ స్పీకర్ ప్రతిభా భారతి

శ్రీకాకుళంలో బ్లూ ఎర్త్ హెూటల్లో జిల్లాలో అన్ని మండలాల్లో టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ నిర్వహించించిన అంబేద్కర్ ఆశయం చంద్రన్న ఆచరణ దళితతేజం తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రతిభ భారతి పాల్గొని ప్రసంగించారు. -న్యూస్‌లీడర్. టెక్కలి.

నిరుద్యోగులకు ఉచిత ఉపాధి శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో బైరెడ్ బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, లాప్‌టాప్ రిపేర్‌లో 45రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్కయ్యపాలెం హైవే జంక్షన్ దరి పోర్టు స్టేడియం ఎదురుగా గల సాయి సౌధా బిల్డింగ్‌లో ఈ నెల 14నుంచి ఉచిత స్వయం ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలి పారు. ఈ ఉచిత శిక్షణలో పాల్గొన దలచిన అభ్యర్థులు 19నుంచి 30 సంవత్స రాల వయసు మధ్య కలిగివుండాని ఇంటర్ పాస్ లేదా ఐటీఐ, డిప్లమో పాస్ అయివుండాని సూచించారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల యువకులు తమ కార్యాయానికి వచ్చిగాని లేదా ఈ కింది ఫోన్ నెంబర్లకు 9441121621, 966680 80446, 9849295472 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సంస్థ నిర్వాహకులు కోరారు.

మరుగుదొడ్ల లక్ష్యం చేరకపోతే కఠిన చర్యలు : కలెక్టర్

సీతంపేట,న్యూస్‌లీడర్: మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను పూర్తిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ధనుంజయరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం సీతంపేట ఐటిడిఎ సమావేశమందిరంలో మండల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రత్యేకాధికారి ఎంఆర్వో, ఎండీఓలు క్షేత్రస్థాయి పర్యాటనలు చెయ్యడం లేదని కార్యాలయం లో కూర్చొని కాకమ్మ కబుర్లు చెపితే జీతాలు నిలుపుదల చేస్తానని హెచ్చరించారు. ఒక సందరరేలో ఎండీవో ఏదో చెప్పగా కలెక్టర్ కోపంతో మాటలు వద్దు పని చెయ్యండి అని మండిపడ్డారు. లబ్దిదారులకు పథకాలు,నిర్మాణ లక్ష్యాలు చేరుకొని ఎడల అధికారుల జీతాలు నిలుపుదల చేస్తానని తెలిపారు. మార్చి 31వ తేదీ నాటికి నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి చేసి ఐటిడిఎ ను మొదటి స్థానములో నిలపాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పీవో శివశంకర్, జెడ్పీసీఈఓ నగేష్, ఆర్‌డబ్ల్యు ఎస్-ఎస్ఈ ఎండిఓ రాధాకృష్ణ ఎంఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

బొబ్బిలి, న్యూస్‌లీడర్ : వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులంతా పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా మంచి పాయింట్లు పొందాలని డిబిసిడబ్ల్యూఒ కుష్బూకొఠారి సూచించారు. స్థానిక ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో తొమ్మిది వసతిగృహాల పదోతరగతి విద్యార్థులకు టెన్త్ పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను రాయాలన్నారు. ఎంతో దూరం నుంచి వచ్చి వసతి గృహాల్లో చదువుకుని మీపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. పదోతరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించే దిశగా సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌ల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పదో తరగతి మెటీరియల్, పరీక్షా ప్యాడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యుఒ నర్సింహం, సోషల్ వెల్ఫేర్ అధికారులు రామానందం, కె.అప్పారావు, దొర, ఆయా వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

మాతాశిశుమరణాలను అరికడతాం

డిఎం అండ్ హెచ్‌వో వెంకటరావు

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాలో మాతాశిశు మరణాలు అన్ని జిల్లాల కంటే తక్కువేనని, అవికూడా లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వర వెంకటరావు తెలిపారు. డిఎంహెచ్ఓగా నియమితులైన ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు సుమారు 16నెలలు పాటు ఇన్‌ఛార్జి డిఎంహెచ్ఓగా వ్యవహరించిన డాక్టర్ పద్మజ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆమె తన పూర్వపు స్థానమైన అదనపు జిల్లా వైద్యశాఖ అధికారిగా కొనసాగుతారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత శాతం ఎక్కువగా ఉన్నందున నిర్మూలిం చేందుకు కషి చేస్తానన్నారు. అలాగే పేదల ఆరోగ్య పరిస్థితి మెరుగు పడేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ప్రభుత్వ పథకాలపై అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామన్నారు. డిఎంహెచ్ఓగా డాక్టర్ వర వెంకటరావు గతంలో తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట సిహెచ్‌సిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పనిచేస్తూ పదోన్నతిపై నియమితులయ్యారు.

బాలల హక్కులు, రక్షణకు డీఎల్ఎస్ఏ తోడుంటుంది



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాలల హక్కులు, వారి రక్షణకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లపుడు తోడుగా ఉంటుందని ఈఎల్ఎస్ఏ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్. దామోధర్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన చైల్డ్‌లైన్ 1098 సాధనలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్, ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం, జిల్లా అధ్యక్షుడు సత్యకుమార్ 1098 సేవలు తాత్కాలికంగా నిలిచిపోయిన సేవలను పరిగణ లోకి తీసుకొని డీఎల్ఎస్ఏ పునరుద్ధరించేలా చర్యలు చేపట్టడంతో జిల్లాఅధికార యంత్రాంగం చర్యలు వేగవంత చేసిందని దీనికి గాను కృతజ్ఞతలు తెలిపారు.

Dwaraka

సంచలన వార్తాపత్రిక
లీడర్

జాతీయం/అంతర్జాతీయం

7

విశాఖపట్నం

శుక్రవారం 9-2-2018

బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపిన వైఎస్ జగన్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటూ వామపక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో గురువారం బంద్ కొనసాగుతోంది. ఏపీ బంద్‌కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. బంద్‌కు సంఘీభావంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నేడు ప్రజాసంకల్పయాత్ర నిలిపివేశారు. ఆయన నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్‌పేట మండలం దుండిగం క్రాస్ జోలగుంటపల్లి శివారు వద్ద బంద్‌లో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వైఎస్ జగన్ ప్లకార్డులు పట్టుకుని బంద్‌కు సంఘీభావం తెలిపారు. కాగా ఏపీలోని పదమూడు జిల్లాల్లో బంద్ సంపూర్ణంగా కొనసాగుతోంది.



విజయవాడ నుంచి ఇండిగో సర్వీసులు

అమరావతి:

విజయవాడ నుంచి మూడు నగరాలకు సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటిం చింది. మార్చి 2 నుంచి ఈ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సంజయ్‌కుమార్ తెలిపారు.

విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రతి రోజూ 3 సర్వీసులు, బెంగళూరు, చెన్నైలకు ఒక్కో సర్వీసు చొప్పున మొత్తం రోజుకు 5 సర్వీసులను నడపనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు రూ.1,246, చెన్నైకు రూ.1,179, బెంగళూరుకు రూ. 1,826 ధరల నుంచి టికెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వచ్చే 2,3 నెలల్లో ముంబై, ఢిల్లీలకు నేరుగా సర్వీసులను ప్రారంభిస్తామన్నారు. ఉడాన్ పథకం కింద తిరుపతి నుంచి కొలా పూర్, కేరళలోని కానూర్‌లకు త్వరలో సర్వీసులను ప్రారంభిస్తామని తెలిపారు.



లోకేష్‌కు ఘనస్వాగతం

గన్నవరం విమానాశ్రయంలో అభిమానులు కేరింతలు



అమరావతి :

విదేశీ పర్యటన ముగించుకుని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి తిరిగి చేరుకున్నారు. 17 రోజుల పాటు దావోస్, అమెరికాలో పర్యటించిన నారా లోకేష్ గురువారం ఉదయం అమరావతికి వచ్చారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేష్‌కు టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అభిమానుల కేరింతలతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది. జయజయ నినాదాలు, పూలమాలలతో అభిమానులు ఎదురొచ్చి అభినందనాలు అందించారు. ఫేస్‌బుక్, ఫ్లిప్‌కార్ట్, వంటి పలు దిగ్గజ సంస్థలతో లోకేష్ భేటీ అయి పలు కంపెనీలను ఏపీలో తమ కార్యకలాపాలు కొనసాగించాలని ఆహ్వానించారు. ఈ పర్యటన ఎంతో విజయవంతమయిందని, ఏపీ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని లోకేష్ అభిప్రాయపడ్డారు.

రాముని గుడా? మసీదా?

అయోధ్యపై సుప్రీం తుది విచారణ



ఢిల్లీ:

అయోధ్యలో వివాదాస్పద రామజన్మభూమి, బాబ్రీ మసీదు కేసులో సుప్రీంకోర్టు నేటి నుంచి తుది విచారణ జరగనుంది. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, మరో ఇద్దరు న్యాయమూర్తులు అశోక్ భూషణ్, ఎస్ అబ్దుల్ నజీర్ లు మొత్తం 13 పిటిషన్లపై మధ్యాహ్నం 2 గంటలకు విచారణ ప్రారంభించనున్నారు. అలహాబాద్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుపై దాఖలైన క్రాస్ పిటిషన్లను వీరు విచారిస్తారు. కాగా, బాబ్రీ మసీదు కేసు చివరిగా గత సంవత్సరం డిసెంబర్ 5న జరుగగా, యూపీ సున్నీ సెంట్రల్ వక్ఫ్ బోర్డు తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, విచారణ వాయిదా వేయాలని కోరిన సంగతి తెలిసిందే. జూలై 2019లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున, వాటిపై విచారణ ప్రభావం చూపుతుందని, ఎన్నికలు ముగిసేంత వరకూ కేసు విచారణ వద్దని సిబల్ వాదించారు. కేసును ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి అప్పగించాలని కూడా ఆయన కోరారు. సిబల్ వాదనను అప్పట్లో తిరస్కరించిన సుప్రీంకోర్టు, ఫిబ్రవరి 8కి విచారణను వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.

సచిన్ కుమార్తె పేరుతో ట్విటర్‌ఖాతా.. టెకీ అరెస్ట్

ముంబయి:

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ కుమార్తె సారా టెండుల్కర్ పేరు మీదుగా నకిలీ ట్విటర్ ఖాతా నడుపుతున్న వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలోని అంధేరికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నితిన్ సిశోడే (39) సారా పేరు మీదుగా నకిలీ ఖాతా నడుపుతున్నట్లు సైబర్ పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆ నకిలీ ఖాతా ద్వారా అతడు ఎన్సీపీ నేత శరద్ పవార్‌ను అవమానపరిచేలా, అపఖ్యాతి కలిగించేలా పోస్టులు చేస్తున్నాడు. పోలీసులు అతడి నుంచి ల్యాప్‌టాప్, రెండు మొబైల్ ఫోన్లు, రూటర్, ఇతర కంప్యూటర్ పరిక రాలను స్వాధీనం చేసుకున్నారు. అతడిపై మోసం, వంచన, పరువు నష్టం తదితర కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా ఫిబ్రవరి 9వ తేదీ వరకు పోలీస్ కస్టడీ విధించారు.



సారా తెండుల్కర్ పేరు మీదుగా ఎవరో నకిలీ ట్విటర్ ఖాతా నడుపుతున్నారని సచిన్ వ్యక్తిగత సహాయకుడు సచిన్ తరఫున సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సారా ప్రస్తుతం లండన్‌లో చదువుకుంటున్నారు. సారా పేరుమీదున్న నకిలీ ఖాతా చూసి షాకయ్యానని, అది నకిలీది అని అనేకసార్లు వెల్లడించానని సచిన్ ఫిర్యాదులో తెలిపినట్లు సమాచారం. సారా పేరు మీదున్న ఖాతా ద్వారా మహారాష్ట్ర రాజకీయాలపై పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, సారా ట్విటర్‌లో యాక్టివ్‌గా ఉండరని, రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపించరని తెలుసుకున్న అనంతరం.. సచిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పోలీసు అధికారి వెల్లడించారు.

సోనియాకు రాహులే బాస్



ఢిల్లీ:

ఇప్పుడు తనకు కూడా రాహుల్ గాంధీనే బాస్ అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. గురువారం కాంగ్రెస్ ఎంపీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సోనియా ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. కుమారుడికి బాధ్యతలు ఇవ్వకముందు 19ఏళ్ల పాటు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేసిన సోనియా ప్రస్తుతం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు. 'ఇప్పుడు నాక్కూడా అతడే బాస్. అందులో ఎలాంటి సందేహం లేదు. మీరందరూ నాతో కలిసి పనిచేసినట్లుగానే అదే నిబద్ధత, నమ్మకం, ఉత్సాహంతో తనతోనూ కలిసి పనిచేస్తారని నాకు తెలుసు' అని కాంగ్రెస్ ఎంపీలను ఉద్దేశించి అన్నారు. 'కాంగ్రెస్ పార్ల మెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా నేను పార్టీ అధ్యక్షుడితో, తోటి నేతలతో కలిసి పని చేస్తాను. ఒకే తరహాలో ఆలోచించే ఇతర రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి వచ్చే ఎన్నికల్లో భాజపాను ఓడించి భారత్‌లో ప్రజాస్వా మ్యాన్ని, లౌకికవాదాన్ని, సహనాన్ని, ఆర్థికంగా అభివృద్ధి చెందే మార్గాన్ని పునరుద్ధరించేందుకు సహక రిస్తాను' అని సోనియా పేర్కొన్నారు. ఈ మేరకు భాజపాకు వ్యతిరేకంగా ఇతర పార్టీల మద్దతు కూడగట్టే విషయంలో సోనియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సాధారణ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు.

దేశంలోని ప్రజలు ప్రస్తుత ప్రభుత్వం పట్ల నిరాశగా ఉన్నారని, దాన్ని తమకు మద్దతుగా మార్చుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ తిరిగి తమ ప్రాభవాన్ని పునరుద్ధరించుకుంటుందని, గుజరాత్, రాజస్థాన్ ఎన్నికలతో ఈ ప్రక్రియ ప్రారంభమైందని సోనియా వెల్లడించారు. మోదీ ప్రభుత్వం ఎక్కువ ప్రచారం చేసుకుని తక్కువ పని చేస్తోందని విమర్శించారు. అలాగే తాజా బడ్జెట్‌పైనా ఆమె విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ నిన్న పార్లమెంటులో కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.

ఆ బస్సులు గాల్లో ఎగరాలా..?

ఢిల్లీ:

ఆర్టీసీ బస్సుల పార్కింగ్ విషయమై ఢిల్లీ హైకోర్టు అక్కడి ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. సరైన పార్కింగ్ సదుపాయం లేకుండా బస్సులు కొనుగోలు చేస్తే ఆ బస్సులన్నీ గాల్లో ఎగరాలా? అని ప్రశ్నించింది. ఢిల్లీ ప్రభుత్వం, ఢిల్లీ రవాణా సంస్థ ఇటీవల అదనపు బస్సుల కోసం ఆర్డర్లు చేశాయి. ఈ సారి స్టాండర్డ్ ఫ్లోర్ సీఎన్‌జీ బస్సులకు బదులుగా 1000 లో-ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యాయి. అయితే కొత్త బస్సులకు అవసరమయ్యే పార్కింగ్ ప్రణాళికను పూర్తిగా రూపొందించకుండానే కొనుగోలు ఆర్డర్లు ఇవ్వడంతో ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము లో-ఫ్లోర్ బస్సులకు వ్యతిరేకం కాదని.. కాని బస్సులకు పార్కింగ్ సంగతి ఏంటని ప్రశ్నించింది. ఆ 1000 బస్సులు గాల్లో ఎగరాలా? అని దుయ్యబట్టింది. దీనిపై ఢిల్లీ చీఫ్ సెక్రటరీ వెంటనే ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటుచేసి పార్కింగ్ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 28లోగా ఆ ప్రణాళికను కోర్టుకు సమర్పించాలని సూచించింది. లేదంటే ఆర్డర్లపై స్టే విధిస్తామని హెచ్చరించింది.



దక్షిణ కొరియాకి తొలిసారిగా.. కిమ్ సోదరి, ప్రేయసి

ప్యోంగ్ యాంగ్:

ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ సోదరి కిమ్ యో జాంగ్ తొలిసారిగా తమ శత్రుదేశం దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. దక్షిణ కొరియాలో జరగనున్న శీతాకాల ఒలింపిక్స్‌లో ఉ.కొరియాకు చెందిన 22 మంది ప్లేయర్లు పాల్గొననున్నారు. ఉ.కొరియాలోని అధికార వర్కర్స్ పార్టీలో కీలక నాయకురాలయిన తన సోదరిని నియంత కిమ్ ద.కొరియాకు తమ దేశ ప్రతినిధిగా పంపాలని నిర్ణయించుకున్నారు. ఒలింపిక్స్‌లో ఉ.కొరియా తరఫున ప్రాతినిథ్యం వహించే ఆటగాళ్ల బృందానికి సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షించే సభ్యులలో కిమ్ సోదరి కిమ్ యో జాంగ్ ఒకరు. కిమ్ సోదరితో పాటు కిమ్ ప్రేయసి సైతం ద.కొరియాలో పర్యటించనుండటంతో అక్కడ చర్చనీయాంశమైంది.

బ్యూటీ ఆర్మీతో కిమ్ ప్రేయసి..

హత్యకు గురైందన్న వదంతుల అనంతరం ఇటీవల వెలుగులోకి వచ్చింది కిమ్ ప్రేయసి హోన్ సాంగ్ వోల్. శీతాకాల ఒలింపిక్స్‌కు ఓ అందగత్తెల సైన్యాన్ని కిమ్ ద.కొరియా పంపేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ బృందానికి నేతృత్వం వహించేది ఎవరంటే కిమ్ ప్రేయసి హోన్ సాంగ్ వోల్. ఇదివరకే హోన్ ద.కొరియా చేరుకున్నారు. హోన్ అక్కడికి రాగానే కిమ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేస్తూ దిష్టిబొమ్మలు తగలబెట్టారు. నియంతగా



దేశాన్ని పాలిస్తున్నాడన్న అపఖ్యాతను తొలగించుకోవడానికి అందగత్తెలను కిమ్ ద.కొరియాకు పంపుతున్నారట. 22 మంది తమ అథ్లెట్లను కిమ్ వింటర్ ఒలింపిక్స్ లో భాగస్వాములు చేయనున్నారు. ప్యోంగ్ యాంగ్‌కు చెందిన మారన్ బాంగ్ బ్యాండ్‌కు హోన్ సాంగ్ వోల్ లీడ్ చేస్తోంది. ఈ బ్యాండ్‌ను హస్తగతం చేసుకున్న కిమ్.. ఒలింపిక్స్ సందర్భంగా ఏర్పాటు చేసే షోలో ప్రదర్శన ఇవ్వాలని వీరిని ఆదేశించిన విషయం తెలిసిందే.

మేధోసంపత్తిలో భారత్ ఇంకా వెనుకడుగే!

వాషింగ్టన్:

ప్రపంచ దేశాలతో పోలిస్తే మేధో సంపత్తిలో భారత్ ఇంకా వెనుకబడే ఉంది. అంతర్జాతీయ మేధో సంపత్తి సూచీని అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా విడుదల చేసింది. మొత్తం 50 దేశాలతో ఈ జాబితాను తయారు చేయగా.. ఇందులో భారత్ అట్టడుగున 44వ స్థానంలో ఉంది.

అయితే గతేడాదితో పోలిస్తే భారత్ స్కోరు కాస్త మెరుగుపడింది. గతేడాది 45 దేశాలతో జాబితాను రూపొందించగా.. అందులో భారత్ 43వ స్థానంలో ఉండటం గమనార్హం. 2017లో భారత స్కోరు 8.4 పాయింట్లు కాగా.. ఇప్పుడు అది 12.03పాయింట్లకు పెరిగింది. ఇక 37.98 పాయింట్లతో ఈ జాబితాలో అమెరికా తొలిస్థానంలో ఉంది. రెండో స్థానంలో యూకే(37.97 పాయింట్లు), మూడో స్థానంలో స్వీడన్(37.03 పాయింట్లు) ఉన్నాయి. కంప్యూటర్ ద్వారా చేసే ఆవిష్కరణల్లో సానుకూల సంస్కరణలు తీసుకురావడంతో పాటు మేధో సంపత్తిపై అవగాహన సదస్సులు నిర్వహించడం, సాంకేతికంగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వల్ల భారత స్కోరు మెరుగుపడిందని నివేదిక చెబుతోంది. అయితే భవిష్యత్‌లో ఇలాంటివి భారత్ మరిన్ని చేయాల్సిన అవసరముందని పేర్కొంది. అమెరికా జీఐపీసీ ఈ జాబితాను రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని సృజనాత్మక అభివృద్ధి, ట్రేడ్ మార్క్, కాపీరైట్, వాణిజ్య రంగ భద్రత తదితర 40 అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ జాబితాను తయారుచేశారు.

కొండ చిలువ, నాగుపాముల భీకర పోరు

ఫ్లోరిడా:

కొండ చిలువ ఎంత పెద్దగా ఉంటుందో తెలుసు కదా. దాన్ని చూస్తేనే మనకు వణుకు పుడుతుంది. ఇక కొండ చిలువ కంటే బలం తక్కువగా ఉన్నా నాగు పాము విషానికి పవర్ ఎక్కువ. ఇది కరిచిందంటే క్షణాల్లో ప్రాణాలు పోతాయి. అలాంటిది ఈ రెండిటి మధ్య హోరా హోరి పోరు జరిగితే ఎవరు గెలుస్తారో చెప్పడం కష్టమే. అయితే ఇటీవలే కొండ చిలువకు నాగుపాముకు మధ్య జరిగిన భీకర పోరులో రెండు సర్పాలు మృత్యుఒడికి చేరాయి.



కొండ చిలువ, నాగుపాము కొట్లాటకు సంబంధించి ఓ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కొండ చిలువ తన బలంతో నాగుపామును చుట్టి హత మార్చిస్తే, నాగుపాము తన చివరి క్షణాల్లో వేసిన కాటుకు కొండ చిలువ ప్రాణాలు పోయాయి. ఈ సంఘటన ఎక్కడ, ఎప్పుడు జరిగింది అనే విషయంలో ఓ క్లారిటీ లేకపోయినా.. కచ్చితంగా ఆగ్నేయాసియాలో చోటు చేసుకొని ఉండొచ్చని ఫ్లోరిడా మ్యూజియం ఆఫ్ న్యాచురల్ హిస్టరీకి చెందిన కోలెమన్ షీహీ, నేషనల్ జియోగ్రఫీకిచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

జితేంద్రపై లైంగిక వేధింపుల కేసు



ముంబయి:

అలనాటి బాలీవుడ్ నటుడు జితేంద్ర తనను లైంగికంగా వేధించాడంటూ అతని బంధువైన ఓ మహిళ హిమాచల్ ప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఇది జరిగింది 50 ఏళ్ల క్రితమని చెప్పడంతో పోలీసులు షాకయ్యారు. వివరాల్లోకెళితే.. 1971 జనవరిలో షిమ్లాలో ఓ సినిమా చిత్రీకరణ జరుగుతున్నప్పుడు జితేంద్ర తనను సెట్స్‌కి రమ్మన్నాడని అప్పుడు తన వయసు 18 అని ఫిర్యాదులో పేర్కొంది. షిమ్లాలోని ఓ హోటల్‌లో దిగానని ఆ సమయంలో జితేంద్ర తాగి తన రూంకు వచ్చి అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపింది. ఈ వార్తలు వెలువడగానే జితేంద్ర తరఫు న్యాయవాది రిజ్వాన్ సిద్దిఖీ మీడియా ద్వారా స్పందించారు. 'నా క్లైంట్ జితేంద్ర ఇలాంటి నీచమైన పనులు చేయరు. మరో విషయమేంటంటే.. ఇది జరిగి 50 ఏళ్లు అవుతోందని ఆమె చెప్తున్నారు. అన్నేళ్లు దాటిపోతే కేసును ఏ న్యాయస్థానం పరిగణించదు. కాబట్టి మీడియా కూడా ఇలాంటి వదంతులకు పాపులారిటీ ఇవ్వొద్దని కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు.

తాజాగా దీనిపై జితేంద్ర కూడా స్పందించారు. తన పేరు, పలుకుబడిని దెబ్బతీయాలనే ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఆమె మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. బాలీవుడ్‌లో జితేంద్ర సంజోగ్, బిలాద్, మజాల్, హిమ్మత్‌వాలా, తోఫా తదితర చిత్రాల్లో నటించారు.

ఏప్రిల్ 1న ఆర్యవైశ్య వధువరుల పరిచయ వేదిక

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:


ఆర్యవైశ్య యువజన సంఘం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వధువరుల పరిచయ మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు పాలూరి రామారావు, కార్యదర్శి కందుల మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీన కళాభారతి ఏసీ ఆడిటోరియం, మద్దిలపాలెంలో నిర్వహించే ఈ వేదికకు దేశంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్న వారైన ఆర్యవైశ్యులందరూ తమ కుటుంబాలలో పెళ్ళి కావల్సిన యువతీ, యువకుల వివరాలను ముందుగా నామమాత్రపు రుసుమును విశాఖనగరంలో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న సంఘం కార్యాలయం వాసవి భవన్‌లో మార్చి 20 లోగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అభ్యర్థుల వివరాలతో పాటు అభ్యర్థి ఫోటో కూడా ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. గత 37 సంవత్సరాల నుండి లాభాపేక్ష లేకుండా ప్రతీ సంవత్సరం తమ సంఘం ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తుందని, ఈ పరిచయ వేదికలో రాష్ట్రం నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, విదేశాలలో స్థిరపడిన ఆర్యవైశ్యులుకూడా పాల్గొనే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సుమారు 400 మంది కాబోయే వధువరులు తమ తల్లిదండ్రులతో ఈ కార్యక్రమంలో పాల్గొని తమ జీవితభాగస్వామిని ఎంచుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు వధువరుల పరిచ మహాసభ చైర్మన్ గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. మరిన్ని వివరాలకు సంఘం కార్యదర్శి కందుల మూర్తి 9247587818 కాని, వధువరుల పరచియ వేదిక చైర్మెన్ గ్రంధి రామకృష్ణారావు 9440102899 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

ఒప్పంద ఉద్యోగుల వేతనాలను పెంచడం హర్షణీయం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్న నిర్ణయం పట్ల విశాఖజిల్లా ఏపీఎన్‌జీవోస్ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. విజయవాడలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమంలో మంత్రులు యనమల రామకృష్ణుడు, కామినేని శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావులను సంఘం నేతలు కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాఖ జిల్లా అధ్యక్షుడు కొఠారు ఈశ్వరరావు మాట్లాడుతూ ఒప్పంద ఉద్యోగుల సర్వీసులకు క్రమబద్ధీకరించాలని ఏపీఎన్ జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్‌బాబు ప్రభుత్వంపై తీవ్ర వత్తిడిని చేసినప్పటికీ, న్యాయ స్థానంలో వివాధాల కారణంగా ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించలేకపోయిందని, అయితే వారి జీతాలైనా పెంచాలని కోరడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. దీని వల్ల జిల్లాలో 560 మందికి మేలు చేకూరిందన్నారు. ఒప్పంద ఉద్యోగుల వేతనాల పెంపునకు అవిశ్రాంతం కృషి చేసిన ఏపీఎన్‌జీఓస్ రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్‌బాబు విశాఖజిల్లా ఒప్పంద ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.రవి శంకర్, విశాఖజిల్లా కార్యదర్శి ఎం. రవికుమార్, విశాఖ జిల్లా సహాధ్యక్షులు పి.ఎం. జవహర్‌లాల్, విశాఖ సిటీ అధ్యక్షులు, విశాఖసిటీ కార్యదర్శి వి.వి.ఆర్.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొఠారు ఈశ్వరరావు

ఆ రైళ్లలోని అన్ని బోగీల్లో 4 సీసీటీవీలు!

ఢిల్లీ:

రైళ్లలో ప్రయాణికుల భద్రతకు కట్టుబడి ఉంటామని ఇటీవల బడ్జెట్ ప్రసంగం సందర్భంగా కేంద్రం స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే కార్యాచరణ మొదలుపెట్టింది. రద్దీ ఎక్కువగా ఉండే శతాబ్ది, రాజధాని, దురంతో రైళ్లలోని అన్ని బోగీల్లో త్వరలో నాలుగేసి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఉత్తర రైల్వే జనరల్ మేనేజర్ విశ్వేశ్ చౌబే తెలిపారు. 'రాజధాని, శతాబ్ది, దురంతో రైళ్లలోని ప్రతీ బోగీలో నాలుగేసి సీసీటీవీలు ఏర్పాటుచేయనున్నాం. ఎంట్రీ గేట్ల వద్ద రెండు, కారిడార్(గ్యాలరీ)లో మరో రెండు సీసీటీవీలు అమర్చుతాం' అని చౌబే తెలిపారు. రాజధానిలో 23 బోగీలు, శతాబ్దిలోని 26, దురంతోలోని 18 బోగీలకు ఈ సదుపాయాన్ని కల్పించనున్నట్లు చెప్పారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో రైల్వేల సామర్థ్యం పెంపు, ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేసిన విషయం తెలిసిందే. ఈసారి బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.1,46,500కోట్లు కేటాయించారు.

Dwaraka

బంద్ దృశ్యమాలిక


మద్దిలపాలెం వద్ద నిలిచిపోయిన లారీలు


ఖాళీగా ఉన్న స్టేషన్ రోడ్డు


బంద్‌లో పాల్గొన్న చిన్నారులు


బంద్‌ను సెల్ బంధిస్తున్న దృశ్యం


రైల్వే స్టేషన్ వద్ద పోలీసుల పహారా


మూతపడ్డా బంగారు దుకాణాలు


స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు


నిర్మానుష్యంగా ఉన్న మద్దిపాలెం రోడ్డు


మద్దిలపాలెం వద్ద వాహనదారుల పాట్లు


బస్సుల్లేక ప్రయాణికులు ఇలా..

నగర స్వచ్ఛతకు ప్రజలు సహకరించాలి

జీవీఎంసి కమిషనర్ హరినారాయణన్







విశాఖపట్నం న్యూస్ లీడర్ :


విశాఖ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సహకరించాలని జీవీఎంసి కమిషనర్ హరినారాయణన్ విజ్ఞప్తి చేశారు. విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 - సిటిజన్ ఫీడ్ బ్యాక్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో విశాఖ నగరం స్వచ్ఛతలో దేశంలోనే మూడో స్థానాన్ని సాధించిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో వచ్చే సంవత్సరం మొదటి స్థానం పొందేలా సహకరించాలని కోరారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయడం ద్వారా చెత్త నిర్వాహణ సులభతరమవుతుందని అన్నారు. ఎందుకు పనికిరాని వ్యర్థాలను కూడా ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. మార్చి 4 వరకు జరిగే సేర్వలో పౌరులంతా పాల్గొని జీవీఎంసీని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ విశాఖ అంబాసిడర్స్ డాక్టర్ జివిఎస్ఎన్ రాజు, ఆచార్య బాలమోహన్ దాస్, డాక్టర్ కూలికుప్పల సూర్యారావు, సింబయోసిస్ అధినేత నరేష్ కుమార్, లీడర్ పత్రిక ఎడిటర్ వి వి రమణమూర్తి, పి ఎల్‌కే మూర్తి, ఎస్‌టిపిఐ డైరెక్టర్ దుబై, తదితరులు పాల్గొని ప్రసంగించారు. అతిధులు తమ ప్రసంగాల్లో నగరంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో అపారిశుద్ధ్యం ఏర్పడుతోందని దీని ద్వారా వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. విశాఖ ప్రజల సహకారంతో నగరం స్వచ్ఛ సాధనలో తొలి స్థానంలో నిలవగలదని ఆశాభావం వ్యక్తంచేశారు. విజ్ఞాన్ సంస్థల అధినేత రత్తయ్య మాట్లాడుతూ... విద్యార్థులంతా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో ఇ వ్యర్థాల డస్ట్‌బిన్‌ను, ఫు/డ్ వేస్ట్ కంపోస్టును ప్రారంభించారు.

స్వదేశాగమనం

మా ప్రియమిత్రులు మళ్ల శ్రీను, శిలపరశెట్టి శ్రీను, పీలా రమణారావు, కాండ్రేగుల వర, ఆళ్ల శ్రీను, కొణతాల వెంకట అప్పారావు సింగపూర్ & మలేషియా విదేశీయానం చేసి స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ..

మీ మిత్రులు

కాండ్రేగుల పోతురాజు
కొణతాల శ్రీనివాసరావు S/o రామప్పడు
శిలపరశెట్టి భాస్కరరావు (కర్రల వ్యాపారం)
రాపేటి శ్రీనివాసరావు (భవానీ క్యాటరింగ్)
కాండ్రేగుల హరికృష్ణ (ఆంధ్రా బ్యాంకు)
కొణతాల సీతారామ్ (గాయకులు)
మళ్ల చిన్న (నిమ్మకాయలు వ్యాపారం)
కాండ్రేగుల బాలకృష్ణ (రాడ్ వైండింగ్)
దాడి రాంబాబు (కిరాణా)
దాడి సురేష్ బాబు (నిమ్మకాయలు వ్యాపారం)





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

దివ్యాంగుడికి ఆదారి మంజు వితరణ

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని రాజాం గ్రామానికి చెందిన కంఠంరెడ్డి గణేష్ అనే దివ్యాంగుడుకి మునగపాక మాజీ ఎంపీపీ ఆదారి మంజు ప్రతి నెలా రూ.500లు చొప్పున అందించనున్నట్లు ప్రకటించారు. పలు దినపత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన ఆమె గణేష్‌కు దివ్యాంగ ఫించన్ వచ్చే వరకు తన ఎంపీటీసీ గౌరవ వేతనం నుండి రూ.500లు సాయంగా అందజేస్తానని ప్రకటించారు. మంజును ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

ప్రత్యేక హోదాపై బంద్ విజయవంతం

స్వచ్ఛందంగా వ్యాపారులు దుకాణాలు మూసివేత



అర్ధనగ్న ప్రదర్శనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

చోడవరం, న్యూస్‌లీడర్:
ప్రత్యేక హోదాపై బీజేపీ, తెలుగుదేశంపార్టీలు దొంగనాటకాలు ఆడుతున్నాయని మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం ప్రత్యేక హోదాపై చేస్తున్న బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఇవ్వడానికి రెండు పార్టీలకు ఇష్టంలేదని, దీనిపై నాటకాలు ఆడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చి బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపించామన్నారు. తెలుగుదేశంపార్టీ ఇప్పటికైనా కళ్లు తెరిచి బహిరంగంగా ఆందోళన చేయాలన్నారు. ఇంత అన్యాయం జరిగినప్పటికీ తెలుగుదేశంపార్టీ పెద్దగా స్పందించలేదని, కేవలం ఎంపీలతో పార్లమెంట్ వద్ద ఆందోళనతో సరిపుచ్చుతున్నారన్నారు. ప్రత్యేక హోదా పట్ల తమ పార్టీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పల్లా నర్సింగరావు, ఏడువాక సత్యారావు, అల్లం రామప్పారావు, సీపీఐ, సీపీఎం నుంచి రెడ్డిపల్లి అప్పలరాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, గూనూరు వరలక్ష్మి, కాంగ్రెస్‌పార్టీ నుంచి మండే శ్రీను, జనసేన నుంచి జెర్రిపోతుల నానాజీ, బీఎస్పీ నుంచి నందికోళ్ల ముత్యాలరావు, పలువురు కార్మికులు, ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో.. వామపక్షాల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన బంద్ బుచ్చెయ్యపేట మండలంలో పాక్షికంగా కొనసాగింది.ముందస్తుగానే ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంతో విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి. ఆర్టీసీ సర్వీసులు నిలిచిపోగా, ఆటోలు, ఇతర వాహనాలు యధావిధిగా తిరిగాయి.వ్యాపార, వాణిజ్య సంస్థలు యధావిధిగా తెరుచుకుని కార్యకలాపాలు సాగించాయి. వడ్డాది నాలుగురోడ్ల కూడలిలో అఖిల పక్ష నాయకులు పలువురు రాస్తారోకో నిర్వహించారు.కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. మోదీకీ, చంద్రబాబుకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి దొండా రాంబాబు, ఉత్తరాంధ్ర చర్చావేదిక చోడవరం కన్వీనర్ అదపా నర్సింహమూర్తి,వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు, వైసీపీ స్థానిక నాయకులు కర్రి తమ్మునాయుడు, దొండా నారాయణమూర్తి, దొండా శ్రీరామమూర్తి, పొలిమేర కృష్ణ,బొన్నాడ శ్రీను, ఎస్.నానాజీ, బి.నారాయణమూర్తి, వీర్ల సురేష్, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడులో.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసినందుకు నిరసనగా వామపక్షాలు, వైఎస్సార్ సీపీ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం బంద్ నిర్వహించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని మండల కేంద్రం కె.కోటపాడులో అన్ని వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారు. మూడురోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం తీరును వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్రానికి బడ్జెట్ అధికంగా కేటాయించాలని, ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్ ప్రకటించాలని నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం నాయకులు ఎర్రా దేముడు, పి.చింతాలు, కాసుబాబు, దాడి ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ ఈర్లె గంగునాయుడు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విభజన హామీలను నేరవేర్చాలని కోరుతూ సీఐటీయూ, కాంగ్రెస్ మూకుమ్మడిగా కశింకోట మండల కేంద్రంలో జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్టేట్ బ్యాంకు, తహశీల్దార్ కార్యాలయం, ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాల, దుకాణాలను మూకుమ్మడి బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కత్తెర శ్రీధర్, మళ్లపురెడ్డి కోటేశ్వరరావు, ఊడిగల నర్సింగరావు, వార్డు మెంబర్ పెంటకోట సత్యనారాయణ, దాకారపు శ్రీనివాసరావు, భవానీ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో.. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ గురువారం సీపీఎం కాంగ్రెస్, వైఎస్సార్ సీపీ నిర్వహించిన బంద్ విజయవంతమైంది. మాడుగుల బస్టాండ్ అవరణలో గురువారం ఉదయం నుంచి ముందుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీకి చెందిన యన్నంశెట్టి సీతారాం, కె.భవానీ, చీడికాడకు చెందిన పీవీజీ కుమార్, వైఎస్సార్ సీపీకి చెందిన మండలపార్టీ అధ్యక్షుడు టి.రాజారామ్, పెదబాబు, బొమ్మిశెట్టి శ్రీను, కొట్యాడ భాస్కరరావు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎంపీటీసీ బొడ్డపాటి శ్రీరామ్మూర్తి, సయ్యపురెడ్డి సత్తిబాబు, భీమరశెట్టి పైడియ్యనాయుడు, కన్నిశెట్టి నగేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులందరూ బస్టాండ్‌లో ధర్నా నిర్వహించి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక హోదా కల్పించాలని, విభజన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు.

గాంధీ పార్కు వద్ద.. టీడీపీ మండలశాఖ ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా రూరల్ ఉపాధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు, సీడీసీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు, ఎంపీటీసీలు ఉండూరి దేముడు, నందారపు సన్యాసిరావు, శ్రీనాథు మధు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశంపార్టీ రాష్ట్రానికి అన్యాయం చేసిందంటూ గురువారం నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

తెలిపారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పుప్పాల అప్పలరాజు, ఉండూరు దేముడు, నందారపు సన్యాసిరావు మాట్లాడుతూ విభజన హామీలను వెంటనే అమలు చేయాలని, రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, రాజధాని నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, పోలవరం ప్రాజెక్టు వెంటనే పూర్తయ్యేలా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కారణంగా మిత్ర ధర్మాన్ని పాటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లెక్కల కాశిబాబు, పి.సూర్యనారాయణ వర్మ, గండి శ్రీనివాసరావు, అలమండ సూర్యారావు, కొర్ని దేముడు, మరువాడ ఈశ్వరరావు, ఎస్వీ కొండలరావు, వేగి రాంబాబు, అళ్ల శివకుమార్, మార్టూరి అప్పారావు, కాళ్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

మునగపాకలో.. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీలను కేంద్రం ప్రభుత్వం నెరవేర్చే వరకు తమ ఆందోలన కొనసాగుతుందని వామపక్షాలు, అఖిలపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులు తేల్చి చెప్పారు. కేంద్రం ప్రభుత్వం విభజన హామీలకు సంబంధించి బడ్జెట్ నిధులు కేటాయించాలని, విశాఖకు రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర బంద్‌లో భాగంగా మునగపాకలోనూ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. వామపక్షాల పార్టీలతోపాటు వైసీపీ, కాంగ్రెస్, వివిధ ప్రజా సంఘాలు బంద్‌కు తమ పూర్తి మద్దతును తెలియజేసి బంద్‌లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, దుకాణాలను మూయించి వేశారు. అలాగే మునగపాక మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. మెయిన్‌రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి, వైసీపీ నాయకులు మళ్ల సంజీవరావు, మళ్ల కృష్ణ, దాసరి అప్పారావు, ఉత్తరాంధ్ర చర్చావేదిక సభ్యులు ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు, కాండ్రేగుల చందు, సీపీఐ నాయకుడు మళ్ల మాధవరావు, సీపీఎం నాయకుడు ఎస్.బ్రహ్మాజీ, అధిక సంఖ్యలో జనం పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తగిన నిధులు కేటాయించలేదని, విభజన చట్టంలో మాదిరిగా ఏపీకి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీలపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పార్టీ అధ్యక్షుడు కళా వెంకటరావుల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో భాగంగా గురువారం మునగపాకలోనూ టీడీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, మాజీ ఎంపీపీ ఆదారి మంజు, మండల టీడీపీ అధ్యక్షుడు దాడి మునిలినాయుడు, మండల టీడీపీ అధికార ప్రతినిధి ఆదారి కాశీబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డి శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆదారి జానకి, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బోదకుర్తి గణేష్, మారిశెట్టి వెంకటరమణ, మద్దాల వీరునాయుడు, వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవింద, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తరలు ఈ నిరసనలో పాల్గొని నినాదాలు చేశారు.

కశింకోటలో.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రధాన మోదీ ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కుతున్నారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మండిపడ్డారు. గురువారం మండల కేంద్రం కశింకోటలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్, బసవ తారక విగ్రహాల వద్ద ఎన్టీఆర్ దంపతులకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు

పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకొంటే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రధాన మోదీ ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మలసాల రమణారావు, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, ఆదారి నర్సింగరావు, పెంటకోట రాము, వేగి వెంకటరావు, కమిడిశెట్టి నర్సింగరావు, కాండ్రేగుల సతీష్, బాబర్, గంగునాయుడు, అనకాపల్లి నాయకులు పచ్చికూర రాము, బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, డాక్టర్లు విష్ణుమూర్తి, సత్యవతి, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో.. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేయడాన్ని నిరశిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నర్సీపట్నంలో జరిగిన బంద్ విజయవంతమైంది. ప్రజలు స్వచ్ఛంధంగా బంద్‌కు సహకరించారు. ఉదయం నుంచి నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్‌లో బస్సులు కదల్లేదు. దీంతో అనేక మంది ప్రయాణాలను రద్దు చేసుకున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు తెరుకోలేదు. నర్సీపట్నంలోని వైద్య సేవలు మినహా మిగిలిన అన్ని రంగాల్లోను ప్రజలు, వ్యాపారులు బంద్‌కు సహకరించారు. డివిజన్ కేంద్రమైన నర్సీపట్నం జనసందారం లేక వెలవెలబోయింది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలు సైతం నిర్మానుషంగా మారాయి. బస్సులతో పాటు ఆటోలు కూడా నడవకపోవడంతో బంద్ ఛాయలు పూర్తిగా కనిపించాయి. నర్సీపట్నం బస్టాండ్ నుంచి అబీద్‌సెంటర్ వరకు వామపక్షాలు ర్యాలీ నిర్వహించాయి. వైసిపి ఆధ్వర్యంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ గణేష్ కూడా ఆందోళనలో పాల్గన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం పార్టీకి చెందిన డి.సత్తిబాబు, ఎ.రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, సిపిఐ నాయకులు ఎస్‌కె.రజాక్, ముఠా కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, ఏఐటియుసికి చెందిన కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

రోలుగుంటలో.. రోలుగుంటలో బంద్ పాక్షకింగా జరిగింది. వామపక్ష నాయకులతో పాటు వైసిపి ఆధ్వర్యంలో బంద్ జరిగింది. ఉదయం నుంచి నాయకులు రోడ్లపై తిరుగుతూ షాపులను మూయించారు. బంద్‌తో పాఠశాలలు తెరుచుకోలేదు. బస్సులు, ఇతర వాహనాలు రానరాలేదు. ఈ కార్యక్రమం వామపక్ష నాయకులతో పాటు వైసిపి మండల అధ్యక్షులు మద్దు అప్పలనాయుడు, కొమరవోలు వైసిపి నాయకులు గొర్లె చల్లమ్మనాయుడు, కొండపాలెం నుంచి బంటు సన్యాసిదేముళ్లు, బుచ్చెంపేట నాయకులు బీపురుపల్లి వెంకునాయుడు, ఒడ్డుప మాజీ సర్పంచ్ కర్రి, జె.నాయుడుపాలెం నాయకులు సక్కా రమణ, జగ్గంపేట ఎంపిటిసి లగుడు వెంకటరమణ పాల్గొన్నారు.

నాతవరంలో.. నాతవరంలో కేంద్రం ఫిబ్రవరి 1న ప్రకటించిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా నాతవరంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుంచి ఎటువంటి షాపులు తెరుచుకోలేదు. ఆర్టీసి బస్సులు, ఆటోలు తిరగకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. టీడీపీ తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో స్థానిక రామాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు టీడీపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాపిరెడ్డి మాణిక్యం, కోఆప్షన్ సభ్యులు బీపురుపల్లి రాజు, బటంశెట్టి సీతారామ్ టీడీపీ యూత్ కార్యదర్శి శెట్టి లోవ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతంలో.. ప్రత్యేక హోదాపై ప్రతిపక్షాల చేపట్టిన బంద్ ప్రశాంతంగా



మునగపాక మెయిన్‌రోడ్డు ఆందోళన చేస్తున్న దృశ్యం

జరిగింది. వైసిపి నాయకులు ముక్కా మహాలక్ష్మినాయుడు, గుమ్మడు సత్యదేవ, కంచిపాటి జగ్గారావు, వి.శ్రీను, శీలం శంకరరావు తదితరులు ప్రతీ గ్రామంలో తిరుగుతూ బంద్ ప్రశాంతంగా జరిగేదుకు సహకరించాలని విద్యా, వ్యాపార రంగాల వారిని కోరారు. ముఖ్యంగా రావికమతం, కొత్తకోట గ్రామాల్లో దుకాణాలు మూయించి రవాణా రంగాన్ని స్తంభింపజేశారు. కొత్తకోట మూడు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో.. మండల కేంద్రమైన నక్కపల్లిలో గురువారం మిత్రపక్షాల ఆధ్వర్యంలో బంద్‌ను ప్రశాంతంగా నిర్వహించారు. పాఠశాలలు, షాపులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. విశాఖజిల్లాకు రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక హోదా కల్పించాలని వైఎస్సార్ సీపీ కన్వీనర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైవేపై బంద్ నిర్వహిస్తుండగా నక్కపల్లి ఎస్ఐ సింహాచలం కొంత మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో వీసం రామకృష్ణ, సీపీఐ నాయకులు ఎ.ప్రభాకరరావు, సీపీఎం నాయకులు ఎం.అప్పలరాజు, కాంగ్రెస్ నాయకులు ఎం.శంకర్‌ను మరికొంత మందిని అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చీడికాడలో.. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా రాష్ట్రంలో తలపెట్టిన బంద్ కార్యక్రమం గురువారం చీడికాడలో పాక్షికంగా జరిగింది. స్వచ్ఛందంగా ప్రజలు బంద్‌లో పాల్గొన్నారు. బంద్ కారణంగా ప్రైవేట్ స్కూళ్లు, మండల పాఠశాల లు, బ్యాంకులు, స్వచ్ఛందంగా మూసివేశారు. గురువారం కోనాంలో గిరిజన సంత కావడంతో బంద్‌కు మినహాయింపు ఇచ్చారు. చీడికాడ, చోడవరం ఆటో యూనియన్ వర్కర్లు బంద్‌కు సంఘీభావంగా ఆటోలను నిలిపివేశారు. ఈ బంద్ కార్యక్రమంలో సీపీఐ, వైఎస్సార్ సీపీ, కాంగ్రెస, పాల్గొన్నారు. ఎర్ర అప్పారావు, శశి అప్పారావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

14న లోగా ఓటర్ల చేర్పులు, మార్పులు పూర్తి చేయాలి

నాతవరం, న్యూస్‌లీడర్:
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల చేర్పులు, మార్పులు ఈ నెల 14లోగా పూర్తి చేయాలని బూత్ లెవెల్ అధికారులకు ఆదేశించినట్లు నాతవరం మండల తహసీల్దార్ కనకారావు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 27 పంచాయతీలో 64 పోలింగ్ కేంద్రాలు పరిధిలో 47,393 మంది ఓటర్లు ఉన్నారన్నారు. వలసపోయిన వారిని తొలగించాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా చేర్పించాలని తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు

రోలుగుంట, న్యూస్‌లీడర్:
రోలుగుంట గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు తహసీల్దార్ అప్పలనాయుడు, ఎస్సై హరికృష్ణలు ప్రారంభించారు. ఈ మేరకు గురువారం కూడా పోటీలు జరిగాయి. మొదటి రోజు కుసర్ల పూడి జిల్లా పరిషత్ హైస్కూల్, మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ జట్లకు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో 12 జట్లు పాల్గన్నాయి ఈ కార్య క్రమంలో సర్పంచ్ పోతల రమణమ్మ ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

15న కొండపాలెంలో జిల్లా స్థాయి గుర్రాల పందాలు

రోలుగుంట, న్యూస్‌లీడర్:
ఈ నెల 15న మహాశివరాత్రి, పోతురాజుబాబు పండుగను పురస్క రించుకొని మండలంలోని కొండపాలెంలో జిల్లా స్థాయి గుర్రాల పందాలను నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ బంటు చిరంజీవి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోటీలకు అన్ని మండలాల నుంచి ఉత్సాహవంతులైన వారు పాల్గనాలని కోరారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు అదే రోజు సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు.

ఆనందలహరితో అవగాహన

గొలుగొండ, న్యూస్‌లీడర్:
పోలవరం పాఠశాలలో ఆనందలహరిపై అవగాహన చేసుకోవాలని ఆనంద లహరి జిల్లా కోఆర్డినేటర్ రామ్మోహనరావు అన్నారు. ఆనంద లహరి అభ్యాసనపై నర్సీపట్నం, గొలుగొండ, రావికమతం, రోలుగుంట మండలాలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు పోలవరం గ్రామంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనందల లహరి అభ్యాసనతో విద్యార్థులు ఆనందంగా విద్యను నేర్చుకుంటారన్నారు. విద్యార్థుల్లో సృతజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎంఇఒ నాగేంద్ర, నాలుగు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

భవననిర్మాణ కార్మికులకు ప్రసూతి ఆర్థిక సాయం



మంజూరు పత్రాలు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్:
మండలంలోని రాజాం గ్రామానికి చెందిన ఇద్దరు భవననిర్మాణ కార్మిక కుటుంబాలకు మంజూరైన ప్రసూతి ఆర్థిక సాయాన్ని గురువారం డీసీసీబీ డైరెక్టర్ కోరుకొండ రవికుమార్ పంపిణీ చేశారు.రాజాం గ్రామానికి చెందిన యన్నంశెట్టి సత్యారావు, యన్నంశెట్టి పార్వతిలకు కార్మిక శాఖ నుండి ప్రసూతి ఆర్థిక సాయం కింద రూ.20వేల చొప్పున మంజూరైంది.ఈ మంజూరు పత్రాలను రవికుమార్ వీరికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఆకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి



మాట్లాడుతున్న మళ్లేటి రాజు

రావికమతం, న్యూస్‌లీడర్: కొత్తకోట గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని విశాఖజిల్లా దళిత బహుజన సంక్షేమ సమాజం జిల్లా కన్వీనర్ మళ్లేటి రాజు కోరారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొత్తకోట చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు విద్యాభివృద్ధికి ఉన్నత చదువుల కోసం దైర ప్రాంతాలకు వెళుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9న ఉదయం 9 గంటలకు కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కాలేజీ విద్యార్థులతో కలిసి ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, అందరూ సహకరించాలని ఆయన కోరారు.

దేవతా వృక్షాన్ని అభివృద్ధి చేయండి



మాట్లాడుతున్న సతీష్, రమేష్‌కుమార్

మాడుగుల, న్యూస్‌లీడర్:
గత కొన్ని సంవత్సరాలుగా రావిచెట్టు, వేపచెట్టు కలిసి ఉన్న దేవతా చెట్టుగా పూజలందుకుంటున్న క్రింది భాగం పూర్తిగా దెబ్బతిన్న కారణంగా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి అభివృద్ధి చేయాలని కోరుతూ మాడుగులకు చెందిన మన్యం జ్యోతి యువజన సేవా సంఘం అధ్యక్షులు మండల సతీష్, భారత నిర్మాణసేన అధ్యక్షుడు గౌరీపట్టపు రమేష్‌కు మార్, సీహెచ్ మధు గురువారం ఉదయం కోరారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ చెట్టుకు గతంలో గ్రామానికి చెందిన మహిళలు ప్రతీరోజు చెట్టు కింద భాగంలో నిత్యం దీపంపెట్టి ప్రదక్షిణలు చేసేవారని చెప్పారు. సంతానంలేని దంపతులు 108సార్లు ప్రదక్షణాలు చేస్తే సంతానం కలుగుతుందనే నమ్మకంతో పూజలు చేశావారన్నారు. కాని ఈ చెట్టు సమీపంలో చేపలు, మాంసం దుకాణాలను ఏర్పాటు చేయడం వలన తీవ్ర దుర్వాసన కారణంగా మహిళలు పూజలు చేయడం మానేశారన్నారు. అయితే పంచాయతీ అధి కారులు చేపలు, మాంసం దుకాణాలను తొలగించారు కాబట్టి ఈ దేవతా చెట్టుకు పూజలు నిర్వహించేలా పూర్వపు వైభవం తీసుకురావాలని వారు కోరారు.



కొత్త అమావాస్య జాతర గోడపత్రిక ఆవిష్కరణ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని శ్రీ నూకాంబిక మాలాధారణ భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటైన గోడపత్రికను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, బీఎస్ఎంకె జోగినాయుడు, మళ్ల గణేష్, పొలిమేర శ్రీను, బుద్ద రాజు, కాండ్రేగుల భాస్కరరావు పాల్గొన్నారు.

నాయకులకు దాడి సంఘీబావం



మద్దతు తెలిపిన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై గురువారం ఉదయం పట్టణ బంద్‌లో పాల్గొన్న వామపక్షపార్టీలకు చెందిన నాయకులను పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకొని అనంతరం విడిచిపెట్టారు. అదుపులోకి తీసుకున్న సీపీఐ, సీపీఎం, వైసీపీలకు చెందిన నాయకులకు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిశెట్టి సురేష్‌బాబు, పలకా రవి, ఆళ్ల ప్రవీణ్, మళ్ల శ్రీనివాసరావు, శ్రీరామదాసు గోవిందరావు, లట్టాల మురళీకృష్ణ, సూరిశెట్టి రమణఅప్పారావు తదితరులు బంద్‌లో పాల్గొన్నారు.

వీఆర్వో సంఘం అధ్యక్షునిగా గణేష్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అనకాపల్లి వీఆర్వో సంఘం అధ్యక్షునిగా ఏవీ గణపతి (గణేష్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షునిగా టి. గంగరాజు, కార్యదర్శిగా అప్పన్న, సహాయ కార్యదర్శిగా వి.సూరిబాబు, కార్యవర్గసభ్యులుగా ఎల్.అప్పారావు, కె.నాగరాజు, ఏవీ సాయిజనార్థన్, వి.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. చిన్ని చిన్న పదవులకు సైతం ఎన్నికలు జరిగిన సందర్భంలో కీలకమైన అధ్యక్ష పదవి ఏకగ్రీవం కావడం విశేషం. గణేష్ నాయకత్వ పటిమకు, సహచర సంఘ సభ్యులకు అతనుకున్న సంబంధాలకు ఈ ఎన్నిక నిదర్శనం. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను గణేష్ సహచర వీఆర్వోలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వీఆర్వోల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ జీవితంలో ఉపయోగపడుతుంది

ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ ఎం. శ్రీనివాసరావు



మెమెంటో ఇచ్చి సత్కరిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ అనేది ఎన్నో రకాలుగా మన నిత్య జీవితంలో ఉపయోగపడుతుందని ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులు పాటు ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ - ఐఓటీపై నిర్వహించిన వర్కుషాప్ బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మన నిజ జీవితంలో జరిగే అన్నిరకాల పనులు ఎంబెడ్డెడ్ సిస్టమ్స్‌ను పోలి ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దాడి రత్నాకర్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. ప్రభాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్. ఈశ్వరరావు, హెచ్ఓడి ఈసీఈ బీవిఎన్ శ్రీనివాసరావు, రిసోర్స్‌పర్సన్లు ఉమా మహేశ్వరరావు, డి.కళ్యాణ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Dwaraka